RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా నిజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక 18వ వసంతంలోకి

EDITOR :Boorla Venkatesham KARIMNAGAR VOLUME:18 ISSUE:13 THURSDAY,JUNE 11,2026 PAGES:20 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :13 గురువారం, జూన్ 11, 2026, పేజీలు -20 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# ఉత్తర తెలంగాణ ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యత

- పూడికతీత చేపట్టి నిజాంసాగర్, శ్రీరాంసాగర్ నీటి నిలువ సామర్థ్యం పెంచుతాం
- కాలువ కట్టలపై సోలార్ విద్యుత్ ఉత్పత్తికి తక్షణ చర్యలు
- మేడిగడ్డ పునరుద్ధరణకు కృషి
- రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి
- జాకోరా, చందూర్ ఎత్తిపోతల పథకాలకు ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి
- సిద్ధాపూర్ రిజర్వాయర్ పనులు క్షేత్రస్థాయిలో పరిశీలన



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఉత్తర తెలంగాణ జిల్లాలలోని సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర భారీ నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. నిజామాబాద్ జిల్లా వర్ని మండలం సిద్దాపూర్ రిజర్వాయర్ నిర్మాణ పనులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కార్ తదితరులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రిజర్వాయర్ కు సంబంధించిన వివరాలతో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ తిలకించారు. 106 కోట్ల రూపాయల వ్యయంతో 7,975 ఎకరాల ఆయకట్టుకు 2లో




## భవిష్యత్తు నగరాన్ని రద్దు చేస్తామంటే బండకేసి కొడతారు

-శుక్రాచార్యుడు ఫామ్‌హౌస్‌లో ఉన్నారు..-కబ్జాకోరులపై ఉక్కుపాదం మోపుతాం..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని కొందరు మాట్లాడుతున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తు నగరాన్ని రద్దు చేస్తామంటే బండకేసి కొడతారని హెచ్చరించారు. అలాంటి వారికి మిగతా2లో

- జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న రికార్డును అధిగమించిన మోదీ
- 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఎన్డీఏ ప్రత్యేక సమావేశం
- ఢిల్లీలోని భారత్ మండపంలో జరగనున్న కార్యక్రమానికి అగ్రనేతల హాజరు
- మోదీకి అభినందనగా తీర్మానం ఆమోదించే అవకాశం



## ప్రధానిగా మోదీ సరికొత్త చరిత్ర..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత రాజకీయాల్లో ఒక అరుదైన మైలురాయిని అందుకున్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై కేంద్రంలో సుదీర్ఘకాలం పాటు నిరవధికంగా సేవలు అందించిన ప్రధానిగా ఆయన సరికొత్త చరిత్ర సృష్టించారు. ఈ క్రమంలో భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న రికార్డును మోదీ అధిగమించారు. బుధవారం నాటికి ప్రధానిగా 12 ఏళ్ల (4,399 రోజులు) -మిగతా2లో

## ఆమెపై తెలంగాణలో ఎలాంటి కేసులు లేవు



2

- మధ్యప్రదేశ్‌లో రాజ్యసభ ఎన్నికలు
- కాంగ్రెస్ నేత మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ
- ఇది బీజేపీ చేసిన సీట్ల దొంగతనం అంటూ సీఎం రేవంత్ రెడ్డి విమర్శ
- తెలంగాణలోని సివిల్ కేసు వివరాలు లేవని నామినేషన్ రద్దు
- ఈసీని కలిసేందుకు కాంగ్రెస్ యత్నం.. కోర్టుకు వెళ్తామని ప్రకటన
- కాంగ్రెస్ నేతలే సమాచారం ఇచ్చారంటున్న మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రి



## జర్మన్ భాషా శిక్షణ ద్వారా విదేశీ ఉపాధి అవకాశాలు

రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ, కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జర్మన్ భాష శిక్షణ ద్వారా విదేశీ ఉపాధి అవకాశాలు పెంపొందించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు.బుధవారం టాస్క్ ఆధ్వర్యంలో జిల్లాలోని మందమర్రి పట్టణంలోని ఇల్లందు క్లబ్ లో ఏర్పాటు చేసిన జర్మన్ భాషా మిగతా2లో

## మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్‌ను తప్పించాలని బీజేపీ కుట్ర



ప్రైవేట్ కేసును అడ్డం పెట్టుకొని కుట్ర: మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణపై ఎంపీ చామల

మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించిన ఎన్నికల అధికారులు

కుట్రపూరితంగా నామినేషన్ రిజెక్ట్ చేశారన్న చామల

కాంగ్రెస్‌ను రేసు నుంచి తప్పించేందుకు ముందు నుంచే బీజేపీ స్కెచ్ వేసిందని విమర్శ

మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను ఎన్నికల అధికారులు తిరస్కరించడంపై రాజకీయ రగడ ముదురుతోంది. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ 2



## ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం



మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సహా సంక్షేమ పథకాలు అమలు..

మున్నేరు వరద సమస్యలకు శాశ్వత పరిష్కారంగా రిటైనింగ్ వాల్ నిర్మాణం..

పారిశుద్ధ్యం, పచ్చదనం పెంపుతో ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి కృషి..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు మిగతా2లో

## రేవంత్ పాలనలో నిత్యం ఆడబిడ్డలపై అఘాయిత్యాలే

- ఖమ్మం బాలిక పై దురాగతం, మల్కాజ్ గిరి లో మహిళ కాల్చివేత ఘటనలు తీవ్రంగా కలిచివేశాయి
- సీఎం రేవంత్ రెడ్డి పాలనపై పట్టు కోల్పోయారు
- మహిళలపై అఘాయిత్యాలకు ప్రభుత్వానిదే బాధ్యత
- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత



## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జూపల్లి

### మినీ స్టేడియం కోసం సొంత భూమి విరాళం!

- గతంలో వీపనగండ్ల వెళ్లినప్పుడు మినీ స్టేడియం కావాలని జూపల్లిని అడిగిన స్థానిక యువత
- తన సొంత భూమి ఇస్తానని నాడు మాట ఇచ్చిన జూపల్లి



2

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రాజకీయాల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే నేతలు చాలా అరుదుగా ఉంటారు. అలాంటి వారిలో తాను ఒకడినని నిరూపించుకున్నారు రాష్ట్ర




## హైడ్రా కమిషనర్‌పై హైకోర్టు తీవ్ర అసంతృప్తి

కోర్టు ధిక్కరణ కేసులో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తీరుపై హైకోర్టు అసంతృప్తి

భూ వివాదాల్లో కోర్టు ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘిస్తున్నారని ఆరోపణలు

గతంలోనూ కమిషనర్‌కు పలుమార్లు నోటీసులు జారీ చేసిన న్యాయస్థానం

చట్టానికి ఎవరూ అతీతులు కారని హైకోర్టు స్పష్టీకరణ

తాజా విచారణలో కమిషనర్ నుంచి పూర్తి వివరణ కోరిన కోర్టు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కోర్టు ధిక్కరణ కేసుకు సంబంధించి 'హైడ్రా' (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ -మిగతా2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం
GENERAL NEWS

## ఆమెపై తెలంగాణలో ఎలాంటి కేసులు లేవు

**-మొదటి పేజీ తరువాయి** :మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు పోటీ చేస్తున్న కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను తిరస్కరించడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఇది బీజేపీ పన్నిన కుట్ర అని, ఆ పార్టీ 'సీట్ల దొంగతనానికి' పాల్పడిందని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఇదొక చీకటి రోజని, ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా అభివర్ణించారు. మీనాక్షి నటరాజన్‌పై తెలంగాణలో ఎలాంటి క్రిమినల్ కేసులు లేవని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఓట్ల దొంగతనం తర్వాత ఇప్పుడు బీజేపీ సీట్ల దొంగతనానికి దిగిందని ఆరోపించారు. తెలంగాణకు చెందిన ఓ మాజీ కార్పొరేటర్ కేసుకు సంబంధించిన వివరాలను అఫిడవిట్‌లో పొందుపరచలేదని బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేయడంతో మధ్యప్రదేశ్‌లో రిటర్నింగ్ అధికారి ఆమె నామినేషన్‌ను తిరస్కరించారు. ఈ వ్యవహారంపై జైరాం రమేష్ నేతృత్వంలోని కాంగ్రెస్ బృందం ఎన్నికల సంఘాన్ని కలిసేందుకు ప్రయత్నించగా, వారిని అడ్డుకున్నారని సమాచారం. దీనిపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అయితే, ఈ కేసుకు సంబంధించిన సమాచారాన్ని కాంగ్రెస్ అంతర్గత నేతలే తమకు అందించారని మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రి ఒకరు చెప్పడం గమనార్హం. మరోవైపు, ప్రతిపక్షాలను అణచివేసి, దేశంలో ఏక పార్టీ పాలనను స్థాపించడానికే బీజేపీ ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని మీనాక్షి నటరాజన్ ఆరోపించారు.

## మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్‌ను తప్పించాలని బీజేపీ కుట్ర

**-మొదటి పేజీ తరువాయి** : ఈ వ్యవహారంపై కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒక చిన్న ప్రైవేట్ కేసును అడ్డం పెట్టుకొని, కావాలనే కుట్రపూరితంగా మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను రిజెక్ట్ చేశారని ఆయన విమర్శించారు. బీఎన్ఎస్ (దీమీా) యాక్ట్ 230 ప్రకారం ఫామ్ 26 సబ్మిట్ చేయాల్సిన అవసరం లేదని... చట్టాలను తుంగలో తొక్కి బీజేపీ ఈ చర్యలకు పాల్పడుతోందని ఎంపీ స్పష్టం చేశారు. కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఈడీ, సీబీఐలతో పాటు ఎన్నికల సంఘాన్ని కూడా అడ్డం పెట్టుకొని... బీజేపీ ఈ ఎన్నికలను తమ ఖాతాలో వేసుకోవాలని చూస్తోందని చామల ఆరోపించారు. "మధ్యప్రదేశ్‌లో బలబలాల ప్రకారం బీజేపీకి రెండు రాజ్యసభ సీట్లు, కాంగ్రెస్‌కు ఒక సీటు వచ్చే అవకాశం ఉంది. అలాంటప్పుడు మూడో అభ్యర్థిని బీజేపీ ఎందుకు పోటీలో నిలబెట్టింది?" అని ఆయన ప్రశ్నించారు. దీన్ని బట్టే కాంగ్రెస్‌ను ఎలాగైనా రేసు నుంచి తప్పించాలని బీజేపీ ముందు నుంచే స్కెచ్ వేసిందని అర్థమవుతోందన్నారు.

## ప్రధానిగా మోదీ సరికొత్త చరిత్ర..

**-మొదటి పేజీ తరువాయి** : 1952లో దేశంలో తొలి సార్వత్రిక ఎన్నికలు జరిగిన తర్వాత నెహ్రూ పదవీకాలాన్ని (4,398 రోజులు) ఈ పోలికకు ప్రామాణికంగా తీసుకున్నారు. ఇందిరా గాంధీ 14 ఏళ్లకు పైగా ప్రధానిగా పనిచేసినప్పటికీ, ఆమె పదవీకాలం నిరంతరాయంగా కొనసాగలేదు. దీంతో 2014, 2019, 2024లలో వరుసగా మూడుసార్లు చారిత్రక విజయం సాధించి, నిరవధికంగా ప్రధానిగా కొనసాగుతున్న నేతగా మోదీ నిలిచారు. ఈ చారిత్రక ఘనతను, ఎన్డీఏ ప్రభుత్వం 12 ఏళ్లు పూర్తి చేసుకోవడాన్ని పురస్కరించుకుని బుధవారం ఢిల్లీలోని భారత్ మండపంలో ఒక కీలక సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ, బీజేపీ అగ్రనేతలు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, జేపీ నడ్డా, శివరాజ్ సింగ్ చౌహాన్‌తో పాటు 22 ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు, మిత్రపక్షాల నేతలు హాజరుకానున్నారు. ఈ సమావేశంలో ప్రధాని మోదీకి అభినందనలు తెలుపుతూ ఎన్డీఏ ఒక తీర్మానాన్ని ఆమోదించనున్నట్లు సమాచారం. ప్రభుత్వ విజయాలు, భవిష్యత్ విధానాలు, రాజకీయ వ్యూహాలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. మోదీ హయాంలో కొత్త పార్లమెంట్ భవనం, సెంట్రల్ విస్టా, కర్తవ్య పథ్, వందే భారత్ రైళ్లు, స్టాట్యూ ఆఫ్ యూనిటీ, ఐఎన్ఎస్ విక్రాంత్ వంటి అనేక ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు రూపుదిద్దుకున్న విషయం తెలిసిందే.

## జర్మన్ భాషా శిక్షణ ద్వారా విదేశీ ఉపాధి అవకాశాలు

**-మొదటి పేజీ తరువాయి** :మందమర్రి పట్టణంలోని ఇల్లందు క్లబ్ లో ఏర్పాటు చేసిన జర్మన్ భాషా శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మండల తహసిల్దార్ సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రాజలింగు, టాస్క్ జనరల్ మేనేజర్ రాధాకృష్ణ,టామ్ కామ్ మేనేజర్ నాగభారతి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ...ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించాలని పట్టుదల ఉన్న వారిని ప్రోత్సహిస్తామని తెలిపారు.ప్రపంచ వ్యాప్తంగా అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయని, ముఖ్యంగా జర్మనీలో నైపుణ్యం కలిగిన యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. జర్మనీలో నర్సింగ్, సాంకేతిక,పారిశ్రామిక రంగాలలో లక్షలాది ఉద్యోగాలలో ఖాళీలు ఉన్నాయని, తెలంగాణ యువత అవకాశాలను అందిపుచ్చుకునేలా రాష్ట్ర ప్రభుత్వం టాస్క్ ద్వారా జర్మన్ భాషా శిక్షణ అందిస్తుందని తెలిపారు.ఉద్యోగం ఎక్కడ లభిస్తే అక్కడికి వెళ్లి పని చేసే దృక్పథం యువతలో ఉండాలని తెలిపారు.తాను పారిశ్రామికవేత్తగా పని చేసిన అనుభవాన్ని ప్రస్తావిస్తూ మార్కెట్ ఉన్న ప్రాంతాలలో పరిశ్రమలు స్థాపించడం వల్ల వేలాది మందికి ఉపాధి కల్పించగలిగామని తెలిపారు.స్థానికతకే పరిమితం కాకుండా అవకాశాలను వెతుక్కుంటూ ముందుకు వెళ్లాలని యువతకు సూచించారు. జర్మనీలో వారానికి కేవలం 32 నుండి 35 గంటల పని సమయం మాత్రమే ఉంటుందని,మిగతా సమయంలో ఇతర నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. జర్మనీలో నెలకు 2 లక్షల 50 వేల రూపాయలు, ఆపైన ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.ప్రైవేట్ ఏజెన్సీల మోసాలకు గురి కాకుండా ప్రభుత్వ సంస్థ అయిన టాస్క్ ద్వారా శిక్షణ పొంది విదేశీ ఉద్యోగాలను పొందాలని, ఇప్పటికే ఈ కార్యక్రమానికి 112 మంది యువత నమోదు చేసుకున్నారని, వారందరికీ నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలు కల్పించడం బాధ్యతగా తీసుకుంటామని తెలిపారు.

## భవిష్యత్తు నగరాన్ని రద్దు చేస్తామంటే బండకేసి కొడతారు

**-మొదటి పేజీ తరువాయి** : బుధవారం భారత్ ఫ్యూచర్ సిటీలో.. ఫ్యూచర్ సిటీ అభివృద్ధి సంస్థ భవనాన్ని ప్రారంభించారు. ఖీజణూ లోగో, వెబ్‌సైట్‌ను సీఎం ఆవిష్కరించారు. ఔటర్ రింగ్ రోడ్‌ను బీజేపీ, బీఆర్ఎస్ నేతలు అడ్డుకున్నారని ఆగ్రహించారు. అభివృద్ధి జరగొద్దని కుట్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

**శుక్రాచార్యుడు ఫామ్‌హౌస్‌లో ఉన్నారు..**

ఇప్పుడు ఫ్యూచర్ సిటీని అడ్డుకునేందుకు కొందరు యత్నిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. శుక్రాచార్యుడు ఫామ్‌హౌస్‌లో ఉన్నారని ఎద్దేవా చేశారు. మారీచుడు, సుభాహు జనంలోకి వచ్చారని సెటైర్లు గుప్పించారు. వీళ్లంతా కలిసి తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. కడుపునిండా విషం నింపుకొని కుట్రలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఏడ్చేవాళ్లు ఏడవండి.. తాము అభివృద్ధి చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. నిన్న కురిసిన రెండు గంటల వర్షానికే హైదరాబాద్ వరదమయమైందని చెప్పుకొచ్చారు. ఇదేనా మీ పదేళ్ల అభివృద్ధి? అని ప్రశ్నించారు. చెరువులు, నాలాలు కబ్జా చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

**కబ్జాకోరులపై ఉక్కుపాదం మోపుతాం..**

బతుకమ్మ కుంట ఏమైనా ఎడ్ల సుధాకర్ తాత ఆస్తినా? అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. కబ్జాకోరులు బాధపడినా పర్వాలేదని.. తమ అభివృద్ధి ప్రయత్నం మాత్రం ఆగదని తేల్చిచెప్పారు. కబ్జాకోరులపై ఉక్కుపాదం మోపుతామని.. తోకలు కత్తిరిస్తామని హెచ్చరించారు. తెలంగాణకు 60 శాతం ఆదాయం హైదరాబాద్ నుంచే వస్తోందని వ్యాఖ్యానించారు. ప్రపంచానికి దిక్సూచిగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం నిలుస్తుందని పేర్కొన్నారు. టోక్యో, సింగపూర్‌తో ఫ్యూచర్ సిటీ పోటీ పడుతుందని చెప్పుకొచ్చారు. ప్రపంచంలోనే గొప్ప నగరంగా ఫ్యూచర్ సిటీ ఉంటుందని ఉద్ఘాటించారు. ప్రపంచ దేశాలను ఫ్యూచర్ సిటీకి తీసుకొస్తున్నామని వివరించారు. ఫ్యూచర్ సిటీలో పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఉత్తర తెలంగాణ ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యత

**-మొదటి పేజీ తరువాయి** :106 కోట్ల రూపాయల వ్యయంతో 7,975 ఎకరాల ఆయకట్టుకు నీరందించే జాకోరా, చందూర్ ఎత్తిపోతల పథకాలను అట్టహాసంగా ప్రారంభించారు. హెలికాప్ట ర్‌లో సిద్దాపూర్ చేరుకున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కర్, నిజామాబాద్ కలెక్టర్ ఇలా త్రిపాఠి, కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర, నిజామాబాద్ అదనపు డీసీపీ శుభం నగ్రాలే, డీఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్ తదితరులు హెలిప్యాడ్ వద్ద పుష్ప గుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జాకోరాలో ఏర్పా టు చేసిన బహిరంగ సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి రంగానికి, పౌర సరఫరాలకు ఎనలేని ప్రాముఖ్యత ఇస్తోందని గుర్తు చేశారు. భూసేకరణ, అటవీ అనుమతులు, ఆర్ అండ్ ఆర్ తదితర వాటి కోసం ప్రభుత్వ ం రూ. 5వేల కోట్లు కేటాయిస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగు నీరు అందించేలా చర్యలు తీసుకుంటో ందని అన్నారు. ఇందులో భాగంగానే లోయర్ మానేరు, మిడ్ మానేరు డ్యామ్ లు, కడెం ప్రాజెక్టులలో నీటి నిల్వ సామర్థ్యం పెంపొందిం చేందుకు పూడికతీత చేపడుతున్నామ ని తెలిపారు. అదే తరహాలో నిజామాబాద్ ఉమ్మడి జిల్లా వరప్రదాయిని నిజాంసాగర్, ఉత్తర తెలంగాణ జిల్లాలకు అత్యంత కీలకమైన శ్రీరాంసాగర్ ప్రాజెక్టులలో కూడా పూడికతీత చేపట్టి రిజర్వాయర్ల నిల్వ సామర్థ్యం పెంపొంది స్తామని ప్రకటిం చారు. కాలువ కట్టలపై సోలార్ విద్యుత్ ఉత్పత్తికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిం చారు . గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన మేడిగడ్డ బ్యారేజి లోపభూయిష్ట నిర్మాణం, డిజైన్ల వల్ల కొన్నాళ్ళకే కూలిపోయిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆక్షేపించారు. రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని మేడిగడ్డ, సుందిల్ల, అన్నారం బ్యారేజీలను తిరిగి వినియోగంలోకి తెచ్చేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టుల పేరిట లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేశారని, అయినప్పట ికీ రైతులకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని దుయ్యబట్టా రు. గత ప్రభుత్వ హయాంలో కట్టిన మేడిగడ్డ బ్యారేజి కొన్ని రోజులకే కూలిపోవడం జరిగిందని, కానీ నిజాం నవాబు నిర్మించిన నిజాంసాగర్, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మి ంచబడిన శ్రీరాంసాగర్, నాగార్జున సాగర్, జూరాల ప్రాజెక్టు లు మాత్రం ఇప్పటికీ చెక్కు చెదరకుండా ఎంతో గట్టిగా నిలబడి ఉన్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ అన్నారు. కాగా, సిద్దాపూర్ రిజర్వాయర్ పనుల పూర్తి కోసం సవరిం చిన ప్రతిపాదనల మేరకు అవసరమైన నిధులను తప్పక కేటాయిస్తామని హామీ ఇచ్చారు.అందులో ప్రభుత్వ పరంగా కొనుగోలు కేంద్రాల ద్వారా 145 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని, 48గంటల లోపే రైతుల ఖాతాలలో బిల్లులు జమ చేస్తూ రూ. 35 వేల కోట్లు చెల్లించామని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా మారుమూల ప్రాంతాల్లో సైతం రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రి భరోసా కల్పించారు. నిరుపేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు అందిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని 5లక్షల కుటుంబాలలోని 3.25 కోట్ల మందికి ఒక్కొక్కరికి ప్రతీ నెల ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని గుర్తు చేశారు. ప్రభుత్వ సలహాదారు, స్థానిక శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మొట్టమొదటగా తన నియోజకవర్గంలో జాకోరా, చందూర్ ఎత్తిపోతల పోతకాలను ప్రారంభించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలోనే అత్యధిక విస్తీర్ణంలో బాన్సువాడ నియోజకవర్గ రైతులు పంటలు సాగు చేస్తూ, అధిక దిగుబడులు సాధిస్తున్నారని అన్నారు. మొత్తం లక్షా 48 వేల ఎకరాలలో పంటలు పండిస్తున్నారని, 95వేల ఎకరాల ఆయకట్టుకు నిజాంసాగర్ నీరు సమకూరుతోందని తెలిపారు. 30 వేల ఎకరాలకు ఎత్తిపోతల పథకాల ద్వారా సాగు జలాలు అందిస్తున్నామని, నిజాంసాగర్ ఆయకట్టు పరిధిలో లేని మిగతా భూములకు కూడా సాగు జలాలు అందించాలనే కృత నిశ్చయంతో సిద్దాపూర్ రిజర్వాయర్ నిర్మాణం చేపట్టామని అన్నారు. ఈ రిజర్వాయర్ పూర్తయితే నియోజకవర్గంలో సాగు నీటి సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సిద్దాపూర్ రిజర్వాయర్ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్ రావు, ఇంజినీర్ ఇన్ చీఫ్ శ్రీనివాస్, సీ.ఈ శ్రీదేవి, బోధన్ ఆర్డీఓ విజయలక్ష్మి, తహసిల్దార్ ప్రశాంత్, సర్పంచ్ సాయిలు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం...

**-మొదటి పేజీ తరువాయి** : బుధవారం ఖమ్మం నగరంలోని ఎఫ్‌సీఐ గోదాం నుంచి బైపాస్ రోడ్డు వరకు రూ.3 కోట్ల 5 లక్షల యూఐడీఎఫ్ నిధులతో చేపట్టిన బీటీ రోడ్డు, సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు, పేద విద్యార్థుల కోసం యంగ్ ఇండియా పాఠశాలల ఏర్పాటు వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఇంట్లో కూడా అన్ని పనులను ఒకేసారి చేయలేమని, అదే విధంగా ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. గుడిసెల్లో నివసిస్తున్న పేదలకు కొత్త ఇళ్ల మంజూరుకు తాను ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానన్నారు. గతంలో మూడు రోజులకోసారి తాగునీరు సరఫరా జరిగేదని, ప్రస్తుతం ప్రతిరోజూ తాగునీరు అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మున్నేరు వరదల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టామని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో ఉన్న సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించి పనులను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. డివిజన్లలో జరుగుతున్న అభివృద్ధి ఎస్థానిక ప్రజాప్రతినిధులు పర్యవేక్షించాలని, రోడ్లు, డ్రెయిన్ల నాణ్యతపై దృష్టి పెట్టాలని మంత్రి సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచకపోతే ప్రజల ఆదాయం ఆసుపత్రులకే వెచ్చించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఖాళీ స్థలాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు మొక్కలు నాటేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ తరహాలో ఖమ్మం నగరం లోనూ వేగంగా అభివృద్ధి జరుగుతోందని, రోడ్ల విస్తరణ, జాతీయ రహదారుల నిర్మాణంతో వ్యాపార అవకాశాలు పెరుగుతున్నాయని మంత్రి తెలిపారు. సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. ఖమ్మం నగర అభివృద్ధిపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. మున్నేరు వరదల నేపథ్యంలో రూ.600 కోట్లతో రిటైనింగ్ వాల్ ప్రాజెక్టుకు మంత్రి కృషి చేశారని, పనుల పురోగతిని స్వయంగా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.వెలుగుమట్ల అర్బన్ పార్కును హైదరాబాద్ కేబీఆర్ పార్కు తరహాలో అభివృద్ధి చేస్తున్నారని, ప్రజలు సాయంత్రం వేళల్లో ఆహ్లాదకరంగా గడిపే కేంద్రంగా తీర్చిదిద్దుతున్నారని చెప్పారు. ఖమ్మం ఖిల్లా రోప్‌వే ప్రాజెక్టు అభివృద్ధి పనులు కూడా కొనసాగుతున్నా యని తెలిపారు. నగర సుందరీకరణ, పచ్చదనం పెంపుపై మంత్రి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని పేర్కొన్నారు. ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ.. మంత్రి ఆదేశాల మేరకు ప్రతి డివిజన్‌లో మెరుగైన రోడ్లు, డ్రెయిన్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పారిశుద్ధ్యం, పచ్చదనం పెంపునకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ. ప్రజా పాలనలో గత రెండున్నర సంవత్సరాలుగా మహిళా సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో పాటు స్వయం సహాయక సంఘాలకు ఆర్టీసీ బస్సులను అద్దె ప్రాతిపదికన అందించి ఆదాయ వనరులు కల్పిస్తున్నామని తెలిపారు. వర్షాకాలంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి డివిజన్‌లో మొక్కలు నాటేందుకు అనువైన ప్రదేశాలను గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, ఆర్డీవో శ్రీనివాస్, సంబంధిత జిల్లా అధికారులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జూపల్లి.. మినీ స్టేడియం కోసం సొంత భూమి విరాళం

**-మొదటి పేజీ తరువాయి** :గతంలో వీపనగండ్ల మండల పర్యటనకు వెళ్లిన సమయంలో.. అక్కడ స్థానిక యువత, క్రీడాకారులు తమకు ఒక మినీ స్టేడియం కావాలని మంత్రి జూపల్లిని అభ్యర్థించారు. వారి కోరికపై సానుకూలంగా స్పందించిన మంత్రి, స్టేడియం నిర్మాణం కోసం తన సొంత భూమిని ఇస్తానని నాడు మాట ఇచ్చారు. ఇప్పుడు ఆ హామీని నెరవేరుస్తూ.. వీపనగండ్ల మండల కేంద్రంలోని సర్వే నెం. 532/ఆ లో తన పేరిట ఉన్న 4 ఎకరాల భూమిని క్రీడాకారుల అభివృద్ధి కోసం అందజేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కోడేర్ మండల తహశీల్దార్ కార్యాలయంలో ఈ భూ బదిలీ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా పూర్తయింది. వీపనగండ్ల మండల తహశీల్దార్ లాగిన్ ద్వారా నిర్వహించిన ఈ ఆన్‌లైన్ ప్రక్రియలో మంత్రి జూపల్లి కృష్ణారావు స్వయంగా డిజిటల్ సంతకం చేసి భూమిని ప్రభుత్వానికి బదిలీ చేశారు. మంత్రి కేటాయించిన ఈ నాలుగు ఎకరాల భూమి ప్రస్తుత మార్కెట్ విలువ సుమారు రూ.1.50 కోట్లకు పైగానే ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. ఈ చారిత్రాత్మక భూ బదిలీ ప్రక్రియకు సాక్షులుగా కాంగ్రెస్ నాయకుడు మునిగొండ గోపి, జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ డిజిటల్ సంతకాలు చేశారు. మంత్రి తీసుకున్న ఈ ఉదార నిర్ణయంపై వీపనగండ్ల మండల ప్రజలు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత యువత, క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మినీ స్టేడియం అందుబాటులోకి వస్తే.. గ్రామీణ ప్రాంతాల్లోని అద్భుతమైన ప్రతిభ గల యువకులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదిగేందుకు ఒక గొప్ప వేదిక లభిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## రేవంత్ పాలనలో నిత్యం ఆడబిడ్డలపై అఘాయిత్యాలే

**-మొదటి పేజీ తరువాయి** :రేవంత్ రెడ్డి పాలనలో మహిళలపై నిత్యం అత్యాచారాలు, దాడులు జరుగుతున్నాయని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం రాష్ట్రంలో ఏదో ఒక చోట మహిళపై జరుగుతున్న దాడులు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. ఖమ్మం నగరంలో 12 ఏళ్ల బాలికపై అఘాయిత్యానికి ఒడిగట్టి ఆ బాలికను నాలుగో అంతస్తు నుంచి తోసేసి హత్య చేయాలని ప్రయత్నించిన ఘటన దారుణమని కవిత అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోనే ఇలాంటి దారుణాలు జరుగుతుంటే మారుమూల ప్రాంతాల్లో మహిళలు, బాలికల భద్రత సంగతేంటనీ ప్రశ్నించారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో మైనర్ బాలికపై జరిగిన అఘాయిత్యం ఘటనలో నిందితుడికి కఠిన శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. అటు మల్కాజ్ గిరిలో ఓ వ్యక్తి తన భార్యను తుపాకీ తో కాల్చి చంపిన ఘటన దారుణమన్నారు. మూడు నెలల క్రితమే నిందితుడు తన భార్యను కాల్చిచంపుతానంటూ బహిరంగంగా బెదిరించాడని కవిత గుర్తు చేశారు. అప్పుడే పోలీసులు స్పందించి చర్యలు తీసుకునే ఉంటే ఓ మహిళ నిండు ప్రాణం బలయ్యేదని కాదన్నారు.

**సీఎం పాలనపై పట్టుకోల్పోయారు**

మహిళల నేరాలను అరికట్టటంలో రేవంత్ రెడ్డి ఘోరంగా విఫలమయ్యారని కవిత అన్నారు. ఈ ప్రభుత్వం నిర్లక్ష్యంగా కారణంగా మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయని ఆరోపించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు గాడి తప్పాయని...ఖమ్మం, మల్కాజ్ గిరి ఘటనలే అందుకు సాక్ష్యమని కవిత అన్నారు. పాలన పై సీఎం రేవంత్ రెడ్డి పట్టు కోల్పోయారని కవిత విమర్శించారు. ఇకనైనా మేల్కొని మహిళల రక్షణ పై యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కవిత డిమాండ్ చేశారు. ఖమ్మం, మల్కాజ్ గిరి ఘటనల్లో నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## హైడ్రా కమిషనర్‌పై హైకోర్టు తీవ్ర అసంతృప్తి..

**-మొదటి పేజీ తరువాయి** :వివాదాస్పద ఆస్తుల వ్యవహారంలో కోర్టు ఉత్తర్వులను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘిస్తున్నారనే ఆరోపణలపై దాఖలైన పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా వివాదాస్పద స్థలాల్లో సైన్ బోర్డుల తొలగింపు, యథాతథ స్థితి (స్టేటస్ కో) పాటించకపోవడం వంటి అంశాలను కోర్టు ప్రస్తావించింది. కమిషనర్ అనుసరిస్తున్న వైఖరి, ప్రక్రియాపరమైన లోపాలపై న్యాయస్థానం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. వ్యక్తిగతంగా హాజరు కాలేని పక్షంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరణ ఇచ్చే అవకాశాన్ని వినియోగించుకోకపోవడాన్ని తప్పుబట్టింది. విచారణకు గైర్హాజరవుతూ మినహాయింపు కోరుతూ కనీసం అఫిడవిట్ కూడా దాఖలు చేయకపోవడం ఆయన నిర్లక్ష్యానికి నిదర్శనమని ఘాటు వ్యాఖ్యలు చేసింది.హైకోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ, 20 రోజుల వరకు బోర్డును ఎందుకు తొలగించలేదో, విచారణకు ఎందుకు హాజరు కాలేదో వివరిస్తూ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ ధర్మాసనం విచారణను మధ్యాహ్నానికి వాయిదా వేసింది. అనంతరం హైడ్రా తరపు న్యాయవాది అఫిడవిట్ సమర్పించడంతో వ్యక్తిగత హాజరు నుంచి కమిషనర్‌కు మినహాయింపునిచ్చింది. అయితే, దాఖలు చేసిన అఫిడవిట్ అసంపూర్తిగా, నిర్లక్ష్యంగా ఉందని అభిప్రాయపడిన కోర్టు.. మరింత సమగ్రమైన నివేదికను సమర్పించాలని స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాలను బేఖాతరు చేయడం రంగనాథ్ వృత్తిపరమైన కెరీర్‌పై ప్రభావం చూపుతుందని, ఈ విషయాన్ని ఆయనకు స్పష్టం చేయాలని న్యాయవాదికి సూచిస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది.

## హైదరాబాద్‌లో దారుణం..

(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

హైదరాబాద్‌లోని మల్కాజ్‌గిరిలో దారుణ ఘటన చోటుచేసుకుంది. కట్టుకున్న భార్యపై అనుమానం పెంచుకున్న ఓ భర్త, ఆమెను తుపాకీతో కాల్చి చంపాడు. మల్కాజ్‌గిరి మారుతి నగర్‌లో జరిగిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.అసలేం జరిగిందంటే..! అరుణ్ అనే వ్యక్తికి పదేళ్ల క్రితం ఓ మహిళతో వివాహమైంది. అయితే, వేధింపుల కారణంగా ఆమె విడిపోయి దూరంగా ఉంటోంది. అనంతరం ఆమె సొంత చెల్లెలైన ఉషారాణితో అరుణ్ సహజీవనం మొదలుపెట్టి, ఐదేళ్ల క్రితం యాదగిరిగుట్టలో వివాహం చేసుకున్నాడు. అప్పటి నుంచి మారుతి నగర్‌లో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. కొంతకాలంగా ఉషారాణి మరొకరితో ఫోన్‌లో చాటింగ్ చేస్తోందని అరుణ్ అనుమానించడం మొదలుపెట్టాడు. ఇదే విషయమై ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఉషారాణి కూడా భర్తకు దూరంగా ఉంటోంది. తన నుంచి దూరంగా ఉండటంతో ఆమెపై పగ పెంచుకున్న అరుణ్, హత్యకు ప్లాన్ చేశాడు. మాట్లాడుకుందామని నమ్మించి ఇంటికి పిలిపించి, తుపాకీతో ఆమెపై కాల్పులు జరిపాడు. బుల్లెట్ తగలడంతో ఉషారాణి అక్కడికక్కడే కుప్పకూలి ప్రాణాలు విడిచింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. హత్యకు ఉపయోగించిన తుపాకీ అరుణ్‌కు ఎక్కడి నుంచి వచ్చిందనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# పోడు సాగుదారుల హక్కులను కాలరాస్తున్న అటవీ అధికారులు

**-అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము**

తెలంగాణ పత్రిక దమ్మపేట జూన్ 10

సత్తుపల్లి మండలం కాకర్లపల్లి బీట్ పరిధిలోని గుడిపాడు శివారులో పేద గిరిజనులు వ్యవసాయ పనులకు అటవీ అధికారులు ఆటంకపరచడాన్ని అఖిలభారత ఐక్య రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఖండించింది గత టీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇచ్చే క్రమంలో ఈ భూముల న్నింటికీ సర్వే నిర్వహించారన్నారు. ఇందులో 60 ఎకరాలకు పట్టాలు కూడా వచ్చాయని, సాంకేతిక కారణాలతో 25 ఎకరాలకు పట్టాలు రాలేదని పేర్కొన్నారు. పట్టాలు లేవనే నెపంతో అటవీ అధికారులు నిత్యం దాడులు నిర్వహించి గిరిజనుల హక్కులను కాలరాస్తున్నారని అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము విమర్శించారు.



చట్టాన్ని కాపాడాల్సిన అధికారులే రణరంగాన్ని తలపించే విధంగా ఘర్షణ వాతావరణం సృష్టించటం చట్ట వ్యతిరేకం అన్నారు. పెద్ద సంఖ్యలో అటవీ అధికారులు పోడు సాగుదారులపై దాడి చేయడం, ఇరువర్గాలకు గాయాలయ్యే విధంగా అటవీ అధికారులు వ్యవహరించడం దారుణమన్నారు. .ఆనాడు సాగు చేసుకునే ప్రతి గిరిజనుడికి పట్టా ఇచ్చారన్నారు. జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో రెండు బిట్లుగా సర్వే చేసిన భూములకు సాంకేతిక కారణాలతో పట్టాలు రాకపోవడం అధికారుల తప్పిదమేనన్నారు. నియోజకవర్గంలో ఎక్కడా లేని విధంగా గుడిపాడు గిరిజనులపై అటవీ అధికారులు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గత రెండు దశాబ్దాలకు ముందు నుంచే గుడిపాడు గిరిజనలు ఈ భూముల్లో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని వారు తెలిపారు. పోడు భూములలో ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యంగా కందకాలు తవ్వడాన్ని అడ్డుకున్న గిరిజన మహిళలపై దాడి చేయడాన్ని నాయకులు తీవ్రంగా ఖండించారు. నిత్యం అటపై అధికారులు పేద గిరిజనులపై కేసులు మోపుతూ వారిని మానసికంగా ,ఆర్థికంగా వేధించడం తగదన్నారు. ఎప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి వారి భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు

# గ్రామ సభలో హెల్మెట్ లను అందించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి, జూన్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామరెడ్డి జిల్లాబిక్నూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రామసభలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా బుధవారం బిక్నూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రామసభలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థుల సమస్యలు, అభివృద్ధి అవసరాలు, సంక్షేమ పథకాల అమలు తీరును గ్రామస్థులతో కలిసి సమీక్షించారు. గ్రామ ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులు వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెల 4, 6, 8, 10 తేదీలలో నాలుగు దఫాలుగా నిర్వహిస్తున్న ప్రత్యేక గ్రామసభల ద్వారా గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో ఉన్న పూరి గుడిసెలను గుర్తించి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలో 10 పూరి గుడిసెలను గుర్తించినట్లు తెలిపారు. ఎస్ఐఆర్



కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహిస్తూ, 18 సంవత్సరాలు నిండిన అర్హులైన వారిని ఓటరు జాబితాలో నమోదు చేయడం, డబుల్ ఓటర్ల పేర్లను తొలగించడం జరుగుతోందని పేర్కొన్నారు. జన సంరక్షణ -- మన సంరక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 36 వేల కందకాలను తవ్వడం జరిగిందని తెలిపారు. గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా, రైతులకు ఆయిల్ పామ్ సాగుపై విస్తృత అవగాహన కల్పించి, పంట విస్తీర్ణాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టాలని సూచిం చారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి అర్హులైన లబ్ధిదారులకు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచిం చా రు. గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, గ్రామసభల ద్వారా ప్రజల సమస్యలకు వేగవంతమైన పరిష్కారం లభిస్తుందని తెలిపారు. "అరైవ్ అలైవ్" కార్యక్ర మాన్ని నిర్వహించి, రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదా రులకు హెల్మెట్లను పంపిణీ చేసి, ప్రతి ప్రయాణంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు భద్రతా నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించి ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింహా రెడ్డి, అదనపు కలెక్టట్ గిరి, గ్రామ సర్పంచ్ రేఖ, సంబంధిత జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: మెచ్చా నాగేశ్వర రావు

**-జలవాగు రహదారి పనులు వెంటనే పూర్తి చేయాలి.. లేకపోతే గ్రామస్థులతో కలిసి ఆందోళన**

తెలంగాణ పత్రిక దమ్మపేట జూన్ 10

దమ్మపేట: అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి మెచ్చా నాగేశ్వరరావు దమ్మపేట మండలం మారప్పగూడెం గ్రామంలో జరిగిన వెద్దుల కృష్ణ -- జానకమ్మ దంపతుల కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం బీఆర్ఎస్ నాయకుడు మోడియం సామ్యూల్ తల్లి అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో వారి నివాసానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులతో సమావేశమైన మెచ్చా నాగేశ్వరరావు వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ ఆత్మీయంగా మాట్లా డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల ను అమలు చేయడంలో విఫలమైందని, ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరై సుమారు 80 శాతం పూర్తయిన జలవాగు గ్రామ రహదారి పనులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా పూర్తి కాలేదని ఆయన విమర్శించారు. రహదారిపై తారు వేయడం వంటి సాధారణ పనులు కూడా ప్రభుత్వం పూర్తి చేయలేకపోతోందని మండిపడ్డారు. జలవాగు రహదారి పనులను నెల రోజుల్లోగా పూర్తి చేయాలని, లేకపోతే గ్రామస్థులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆళ్ల జంగం, మాజీ మండల పరిషత్ ప్రాదేశిక సభ్యుడు చలపతిరావు, గాజుబోయిన యేసుబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, పాగి ముక్తేశ్వరరావు, కోర్స వెంకటేశ్వరరావు, పల్లెల గాంధీ, దారబోయిన రమేష్, సయ్యద్ అలీ, గడ్డం వెంకటేశ్వరరావు, గొర్రెపాటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మానాల గ్రామసభలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కీలక సూచనలు





సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 10, తెలంగాణ పత్రిక

ప్రజలు ఇంటి వద్దే చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి గ్రామ పంచాయతీ పారిశుధ్య వాహనాలకు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రుద్రంగి మండలం మానాల గ్రామంలో బుధవారం నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్షాకాల సన్నద్ధత, ఘన వ్యర్థాల నిర్వహణ, పంటల మార్పిడి, బడిబాట, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, వన మహోత్సవం, ఆయిల్ పామ్ సాగు, రోడ్డు భద్రత, గిరిజన సంక్షేమ పథకాలు తదితర అంశాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాల్లో డ్రైనేజీలను ముందుగానే శుభ్రం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తడి, పొడి, సానిటరీ, ప్రత్యేక చెత్తగా వేరు చేసి పంచాయతీ వాహనాలకు అందించాలని తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వ్యవసాయ రంగంలో రైతులు పంటల మార్పిడి పాటించాలని, ఆయిల్ పామ్, సన్న వడ్లు, కూరగాయలు, పప్పుధాన్యాల వంటి లాభదాయక పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. పంటల సాగుకు ముందు వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా బీఎల్ఓలకు ప్రజలు సహకరించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచేందుకు బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేర్పించాలని కోరారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతకు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కోర్సుల్లో ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు పొందాలని యువతకు సూచించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో-ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి గురించి ప్రజల్లో విస్తృతమైన అవగాహన కల్పించాలి

**-జగిత్యాల జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ ఓ శ్రీనివాస్.**



జగిత్యాల మండలం (తెలంగాణ పత్రిక) జూన్ 10

టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం జగిత్యాల జిల్లా కళ్ళేడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాది గ్రస్తులకు వైద్య శిబిరము అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ క్షయ వ్యాధి బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సలహాలను సూచించారు. రెండు వారాలకు మించి దగ్గు, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం, తెమడలో రక్తం పడటం, చాతిలో పట్టేసినట్టు ఉండడం ఇలాంటి లక్షణాలు ఉన్నప్పుడు దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి విచ్చేసి తగు పరీక్షలు చేయించుకొని మందులు వాడాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్న సన్నిధిలో నందమూరి ఫ్యామిలీ


**-జూనియర్ ఎన్టీఆర్ తల్లి, అత్తమ్మ ప్రత్యేక పూజలు.**



మల్యాల మండలం (తెలంగాణ పత్రిక) జూన్ 10

జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానాన్ని సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ తల్లి నందమూరి షాలిని,అత్తమ్మ నార్నే మల్లీశ్వరి బుధవారం దర్శించుకున్నారు.నార్నే మల్లీశ్వరి హనుమాన్ దీక్ష చేపట్టిన సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి చేరుకోగా వీరికి దేవస్థాన అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు.అనంతరం గర్భగుడిలో స్వామివారికి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు.వేద పండితులు ఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు.దేశ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాల కోసం వారు స్వామివారిని ప్రార్థించారు.

# కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు



శంకరపట్నం, జూన్ 10,తెలంగాణ పత్రిక.

శంకరపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి తిరుపతి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఎమ్మెల్యే ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ నాయకులు శుభాకాంక్షలు తెలిపరాని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిరుపేద వర్గాల సొంత ఇంటి కల ప్రభుత్వం నెరవేర్చాలి

**కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన మాజీ కౌన్సిలర్ హనుమాండ్ల జయశ్రీ.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 10



జగిత్యాల పట్టణానికి సంబందించి గత ప్రభుత్వం కేటాయించిన 4520 ఇండ్లలో ఇప్పటికి దాదాపు 4350 ఇండ్లను లబ్దిదారులకు కేటాయిం చగా ఇంకా మిగిలిన 170 ఇండ్లను తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్స వం రోజున పంపిణీ చేస్తారని లబ్దిదా రులు ఎదురు చూసారు. కాని ఇండ్ల కన్న అబ్దిదారుల సంఖ్య ఎక్కువ మొత్తంలో ఉండటం వల్ల పంపిణీ చేయలేదని, కాని, గత 10 సంవత్స రాల నుండి రేషన్ కార్డుల మంజూరు లేక,కాంగ్రెస్ పభుత్వం ఏర్పడ్డ తరువాత రేషన్ కార్డులు మంజూరు ఇవ్వడంతో పెళ్ళయి రేషన్ కార్డు రాని వారికి, కొంత మందికి రేషన్ కార్డు లేని వారికి ఈ మంజూరీ లో రేషన్ కార్డులు పొందడంతో తిరిగి వీరిలో చాల మంది బడుగు, బలహీన వర్గాల వారు ఇందిరమ్మ ఇండ్ల కొరకు ప్రజావాణి లో కొంత మంది దరఖాస్తులు సమర్పించడంతో లబ్దిదారుల సంఖ్య గణనీయంగా పెరిగింది. కావున, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2026-27 సంవత్సరమునకు నియోజక వర్గానికి 1500 ఇండ్లు కేటాయిస్తూ జిఓ ఇచ్చినందువల్ల జగిత్యాల పట్టణంలో నివసించే ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల నిర్మాణం కొరకు గతంలో ఏవిధంగా నూకపల్లిలో ప్రభుత్వ స్థల సేకరణ చేసి ఇండ్ల నిర్మాణం చేసిన విధంగా జగిత్యాల పట్టణ పరిదిలో లేదా శివారు గ్రామాల పరిదిలో ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి ఇండ్ల నిర్మాణం చేపట్టి లబ్దిదారులకు కలగా ఉన్న సొంత ఇంటిని ఇచ్చి ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం అయిన ఇందిరమ్మ ఇండ్ల ను లబ్దిదారులకి అందచేయాలని వారి అందరి పక్షాన విన్నవించారు.

## మాచ రెడ్డి ఎంపీపీని పరామర్శించిన షబ్బీర్ అలీ



కామారెడ్డి, జూన్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఇటీవల విజయవంతంగా శస్త్రచికిత్స చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి ని, అలాగే మాచారెడ్డి మాజీ ఎంపీపీ సురేష్ ని వారి నివాసంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా పూర్తిస్థాయిలో కోలుకోవాలని ఆకాంక్షించారు.

## నీలోజిపల్లి గ్రామ సీతారామాంజనేయ స్వామి దేవాలయం కేసులో హైకోర్టు తీర్పు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 10, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం నీలోజిపల్లి గ్రామ సీతారామాంజనేయ స్వామి దేవాలయానికి సంబంధించిన వివాదంలో గ్రామ పంచాయతీకి అనుకూలంగా హైకోర్టు కీలక తీర్పు వెలువరించినట్లు సమాచారం.గ్రామ ప్రజల విరాళాలు, పాత గ్రామ దేవాలయ నిధులు, గ్రామ పంచాయతీ నిధులతో నిర్మితమైన ఈ దేవాలయాన్ని ఒక వ్యక్తి వ్యక్తిగత ఆస్తిగా చూపిస్తూ బోయినపల్లి తహసీల్దార్ జారీ చేసిన జవతీఅటఅఫ్ఘ్వ చీశీ. దీ/234/2026 (31-03-2026)ను సవాలు చేస్తూ గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ హైకోర్టును ఆశ్రయించారు.కేసు విచారణ సందర్భంగా ప్రజా దేవాలయాన్ని ఒక వ్యక్తి ఆస్తిగా ఎలా ధృవీకరించారంటూ హైకోర్టు తహసీల్దార్ చర్యలపై ప్రశ్నలు లేవనెత్తినట్లు తెలుస్తోంది. అనంతరం తహసీల్దార్ జారీ చేసిన జవతీఅటఅఫ్ఘ్వ చీశీ. దీ/234/2026ను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం.ఈ తీర్పుతో గ్రామ ప్రజల ఆస్తులు, హక్కుల పరిరక్షణకు న్యాయం జరిగినట్లు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ఆస్తుల రక్షణ కోసం చట్టబద్ధంగా పోరాడిన సర్పంచ్ అనుముల భాస్కర్‌ను పలువురు అభినందించారు."గ్రామ దేవాలయం గ్రామ ప్రజలదే" అనే వాదనకు హైకోర్టు తీర్పుతో బలం చేకూరిందని గ్రామస్థులు పేర్కొన్నారు.

# సంకష్ట గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన కామారెడ్డి బిజెపి నాయకులు

కామారెడ్డి ,జూన్ 10,( తెలంగాణ పట్టిక జిల్లా ప్రతినిధి)



దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ 12 సంవత్సరాలు పూర్తి చేసుకోవడమే కాకుండా భారత ప్రధానిగా అత్యధిక కాలం ప్రధానిగా బాధ్యతలు నిర్వహించిన వ్యక్తిగా రికార్డు సృష్టించిన సందర్భంగా బీజేపీ కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సంకష్ట గణపతి ఆలయంలో బీజేపీ నాయకులు పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్ మాట్లాడుతూ దేశ ప్రధానిగా 2014 నుండి మూడు సార్లు ప్రమాణ స్వీకారం చేసిన నరేంద్ర మోదీ ప్రధానిగా 12 సంవత్సరాలు పూర్తి చేసుకోవడమే కాకుండా దేశ చరిత్రలో అత్యధిక కాలం ప్రధానిగా చేసిన వ్యక్తిగా జవహర్ లాల్ నెహ్రూ రికార్డు ను తిరగరాసిన సందర్భంగా ఆయన ఆయురారోగ్యాల తో ఉండాలని కోరుకుం టూ పట్టణంలోని సంకష్ట గణపతి ఆలయంలో అర్చన చేసి పూజా కార్యక్ర మాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. గుజ రాత్ ముఖ్యమంత్రిగా రాజ కీయ ప్రస్థానం ప్రారంభిం చిన నాటి నుండి ఇప్పటి వరకు ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా నిరంతరం ప్రజా సేవలో, దేశ సేవలు, ధర్మం కోసం పని చేస్తున్న నరేంద్ర మోదీ ఈ దేశానికి అవసరం అని అన్నారు. మరో సారి కూడా ఎన్డీఏ సారథ్యంలో నరేంద్ర మోదీ ప్రధాని అవుతారని అన్నారు.

# మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ ప్రజాస్వామ్యంపై దాడి

కామారెడ్డి ,జూన్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించబడిన ఘటన ప్రజాస్వామ్య వ్యవస్థపై జరిగిన తీవ్రమైన దాడిగా భావిస్తున్నామని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఆరోపించారు. మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించబడిన ఘటన ప్రజాస్వామ్య వ్యవస్థపై జరిగిన తీవ్రమైన దాడిగా భావిస్తున్నామని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసే చర్యలకు పా ల్పడుతున్న బీజేపీ ప్ర జాస్వామ్యాన్ని బలహీ నపరిచే కుట్రలను వరుసగా కొనసాగిస్తో ందని విమర్శించారు. మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ ఘటన బీజేపీ రాజకీయ కుట్రలకు పరాకాష్టగా నిలిచిందని అన్నారు. ఓటర్ల జాబితాల నుంచి పేర్లు తొలగించడం, దొంగ ఓట్లను నమోదు చేయడం, ప్రజాప్రతినిధులను అక్రమంగా చేర్చుకోవడం వంటి చర్యలు బీజేపీ రాజకీయాల్లో సాధారణంగా మారాయని ఆయన ఆరోపించారు. ఎన్నికల ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన ఎన్నికల కమిషన్ కూడా బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందనే అనుమానాలు ప్రజల్లో బలపడు తున్నాయని పేర్కొన్నారు. మొన్నటి వరకు ఓట్లను చోరీ చేసిన బీజేపీ, ఇప్పుడు ఏకంగా రాజ్యసభ సీట్లను కూడా చోరీ చేసే స్థాయికి చేరుకుందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా చెప్పుకునే భారతదేశంలో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం దురదృష్టకరశీ.

# వ్యవసాయ కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించాలి

**-వి బి జి రాంజీ పేరిట చట్టాన్ని రద్దు చేయాలి, పాత విధానమే మహాత్మ,గాంధీ జాతీయ ఉపాధి హామీపేరును కొనసాగించాలి**

**-జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 10, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం రత్నంపేట గ్రామంలో వ్యవసాయ కూలీలు, మరియు ఉపాధి హామీ కూలీల ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన ఆదివారం రోజున జిల్లా కేంద్రంలో సిరిసిల్లలో మున్సిపల్ ఆఫీస్ ప్రక్కన చేనేత వస్త్ర భవన్లో నిర్వహించబడుతున్న జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం మూడవ మహాసభల కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ మహాసభలకు జిల్లాలో ఉన్నటువంటి వ్యవసాయ కార్మికులు జిల్లా కేంద్రానికి వచ్చి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం పిలుపునివ్వడం జరుగు తుంది. గ్రామీణ ప్రాంతా ల్లో అట్టడుగు పొరలలో అతి దుర్భరమైన జీవితాలు గడుపుతున్న వ్యవసాయ కూలీల సమస్యలు పరిష్కరి ంచాలని అనేక ఏళ్లుగా వ్యవసాయ కార్మిక సంఘం పోరాటం చేస్తుంది. ఈ మధ్యకాలంలో ఉపాధి హామీ పని వేదికల వద్ద రెండుసార్లు ఫోటోలు తీయడం అమలులోకి తీసుకొచ్చింది. దాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్ మరియు రత్నంపేట వ్యవసాయ కూలీలు మరియు ఉపాధి హామీ కూలీలు పాల్గొనడం జరిగింది.

# విలాసాగర్ చెరువులో మట్టి తవ్వకాలపై సీపీఎం ఆందోళన

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 10, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం విలాసాగర్ చెరువులో మట్టి తవ్వకాల పేరుతో నిబంధనల ఉల్లంఘనలు జరుగుతున్నాయని మండల సీపీఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్ ఆరోపించారు.అనుమతులు పొందిన లారీలకు బదులుగా అనధికారిక వాహనాలతో పెద్ద ఎత్తున చెరువు మట్టిని తరలిస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మట్టి తవ్వకాల ప్రాంతంలో సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షణ చేపట్టాల్సి ఉన్నప్పటికీ, అక్కడ ఎలాంటి పర్యవేక్షణ కనిపించడం లేదని పేర్కొన్నారు.చిన్న, సన్నకారు రైతులు తమ పొలాలకు మట్టి తీసుకెళ్లాలంటే అనేక నిబంధనలు చూపిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని, అదే సమయంలో కాంట్రాక్టర్లకు మాత్రం సులభంగా అనుమతులు లభిస్తున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు.జిల్లా స్థాయి అధికారులు చెరువుల మట్టి, ఇసుక, మొరం అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని చెబుతున్నప్పటికీ, విలాసాగర్ చెరువులో జరుగుతున్న వ్యవహారాలు అందుకు భిన్నంగా ఉన్నాయని విమర్శించారు.విలువైన చెరువు మట్టిని కాపాడుతూ, రైతాంగ ప్రయోజనాలకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని, అక్రమ తవ్వకాలు మరియు మట్టి మాఫియా కార్యకలాపాలపై వెంటనే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గురజాల శ్రీధర్ జిల్లా అధికార యంత్రాంగానికి విజ్ఞప్తి చేశారు.చెరువుల సహజ వనరులను పరిరక్షిస్తూ రైతులకు ప్రాధాన్యత కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకులు కోరుతున్నారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి

**-సీసీ కెమెరాలు, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన.**

**-రోడ్ సేఫ్టీ గ్రామసభలో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 10



ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం జూలూరుపాడు ఎల్లంకి గార్డెన్స్ నందు ఏర్పాటు చేసిన రోడ్ సేఫ్టీ గ్రామసభకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం,సీటు బెల్ట్ ప్రాధాన్యత,డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి వివరించారు.రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే చాలావరకు రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు. గ్రామాలలో రోడ్డు సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేసుకొని రోడ్డు భద్రత పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. రోడ్డుపై విధులలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నా,లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ,నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని కోరారు.డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్,సెల్‌ఫోన్ డ్రైవింగ్,రాంగ్ రూట్,సిగ్నల్ జంపింగ్,ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడుపుతూ కనిపించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. అనంతరం గ్రామాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని వాటి ప్రాముఖ్యత వివరించారు. గొడవలు, దొంగతనాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించడానికి కేసుల పరిష్కారానికి సహాయపడతాయని గ్రామ ప్రజలకు వివరించారు. అనంతరం సైబర్ నేరాలపై ఎస్పీ అవగాహన కల్పించారు.అత్యాశకు పోయి త్వరితగతిన డబ్బును సంపాదించాలనే ఆలోచనతో చాలామంది సైబర్ నేరాల బారిన పడి కష్టపడి సంపాదించిన నగదును కోల్పోతున్నారని తెలిపారు.చదువుకున్నవారే ఎక్కువమంది సైబర్ నేరాలు బారిన పడుతున్నారని తెలిపారు.ఓటీపి ట్రాప్,ఆన్లైన్ ట్రేడింగ్,సోషల్ మీడియాల ద్వారా ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల గురించి వివరించారు. ప్రభుత్వ నిషేధిత గంజాయిని ఎవరైనా సరఫరా చేస్తున్నట్లుగానీ,సేవిస్తున్నట్లు గానీ తెలిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. చాలామంది యువత గంజాయి మత్తుకు బానిసలై తమ అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఎవరైనా గంజాయి సేవిస్తూ పోలీసులు పట్టుబడితే కేసు నమోదు చేయడమే కాకుండా జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదు, ప్రతి ఒక్క పౌరుడు బాధ్యత. ప్రజల సహకారంతోనే నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ ,మోటారు వాహనాల అధికారి వెంకట రమణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,జూలూరుపాడు సీఐ శ్రీలక్ష్మి, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు,ఎస్సైలు ,సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ కార్డుల పేరుతో వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు

**-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 10 (తెలంగాణ పత్రిక)

జిల్లాలో జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరుగుతోందని, ఈ కార్డుల పేరుతో ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అక్రిడిటేషన్ కార్డులు ఇప్పిస్తామంటూ కొందరు వ్యక్తులు అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు ఇది తీవ్రమైన అంశమని పేర్కొంటూ, ప్రభుత్వం ఉచితంగా జారీ చేసే అక్రిడిటేషన్ కార్డు ల కోసం ఎవరికీ ఒక్క రూపాయి కూడా చెల్లిం చాల్సిన అవస రం లేద ని స్పష్టం చే శారు. అక్రి డిటేషన్ కార్డుల కోసం ఎవరైనా డబ్బులు డి మాండ్ చేస్తే వెంటనే సంబంధిత జిల్లా



పౌరసం బంధాల అధికారి (డీపీఆర్వో)కి లేదా నేరుగా తమకు సమాచారం అందించాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని, అక్రమాలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు అందజేస్తామని, దళారులను నమ్మి మోసపో వద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# ధాన్యం కొనుగోలులో అక్రమాలు నిరూపిస్తే రాజీనామా చేస్తా

**-ధర్మపురిలో ఇసుక తవ్వకాలు స్థానిక అవసరాలకే..**
**-జగిత్యాల జిల్లాలో ధాన్యం కొనుగోలులో కొత్త రికార్డు..**
**-రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్కుమార్**

జగిత్యాల జూన్ 10 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి

జగిత్యాల జిల్లాలో యాసంగి సీజన్లో కొనుగోలు చేసిన ధాన్యంలో ఏలాంటి అక్రమాలు లేవని ధాన్యం కొనుగోలులో అక్రమాలు జరిగినట్లు నిరూపిస్తే తాను మంత్రి పదవికి రాజీనామా చేస్తానని రాష్ట్రసాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్కార్యాలయంలోఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ గత యాసంగి సీజన్ లో జగిత్యాల జిల్లాలో 80వేల మంది రైతుల వద్ద 4.60లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని మంత్రి అడ్లూరి తెలిపారు.ఈఏడాది యాసంగి సీజన్లో జిల్లాలో 5.12 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేయగా ఇప్పటి వరకు 5.08లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు మంత్రి వివరించారు. జిల్లాలో మొత్తం 436 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా ప్రస్తుతం 417 కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు పూర్తి అయ్యాయని మంత్రి వివరించారు. మరో 19కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని మంత్రి వివరించారు. జగిత్యాల జిల్లాలో ఇప్పటి వరకురూ.1,215కోట్లు విలువైన ధాన్యం కొనుగోలు చేయగా ఇప్పటి వరకు 79,736 మంది రైతుల ఖాతాల్లో రూ. 1,075 కోట్లు జమ చేసినట్లు మం త్రి తెలిపారు. రాత్రి, పగలు తేడా లేకుండ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ధాన్యం కొను గోలు ప్రక్రియ పూర్తి చేశా మని మంత్రి అడ్లూరి తెలి పారు. కొనుగోలు ప్రక్రియ లో 24గంటల పాటు అందుబాటులో ఉంటు రైతుల కు సహకరించిన అధికారులను ఈసందర్భంగా మంత్రి అడ్లూరి అభినందనలు తెలిపారు.




**వడ్ల కొనుగోలులో ఏలాంటి అక్రమాలు లేవు..**

జగిత్యాల జిల్లాలో వడ్ల కొనుగోలులో ఏలాంటి అక్రమాలు లేవని మంత్రి అడ్లూరి అన్నారు.మాజీ మంత్రి జీవన్ రెడ్డితో పాటు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వడ్ల కొనుగోలులో జగిత్యాల జిల్లాలో రూ.107కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారని వారు ఆరోపించినట్లు అవినీతికి పాల్పడినట్లు నిరూపిస్తే తాను మంత్రి పదవికి రాజీనామా చేస్తానని మంత్రి అడ్లూరి అన్నారు. ప్రభుత్వంపై బుదర జల్లె కార్యక్రమంలో భాగంగా ప్రతిపక్ష పార్టీలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మంత్రి అడ్లూరి ఆరోపించారు. జీవన్రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్ల కొనుగోలు చేస్తే అవినీతి జరుగలేదు కాని జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లితేనే వడ్ల కొనుగోలులో అవినీతి జరిగిందా అని మంత్రి అడ్లూరి ప్రశ్నించారు. ధర్మపురి నియోజకవర్గంలో ఇసుక అక్రమ రవాణపై ప్రతిపక్షలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయనిమంత్రి అడ్లూరి అన్నారు. ధర్మపురి మండలంలో స్థానిక అవసరాలకు మాత్రమే గోదావరి నుంచి ఇసుక తీసుకుంటున్నారని ఎక్కడ ఇసుక అక్రమ రవాణ జరుగలేదని మంత్రి అడ్లూరి అన్నారు.ఇందిరమ్మ ఇళ్లతో పాటు ప్రభుత్వ నిర్మాణాలను ఇసుక తరలించారని మంత్రి తెలిపారు. ఇసుక రవాణలో ఏలాంటి అక్రమాలు లేవని మంత్రి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంఅధికారంలో ఉన్న సమయంలో వరి వేస్తే ఉరి అన్న నాయకులు ఇప్పుడు వరి పండించిన రైతులకు ప్రజా ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి ధాన్యం కొనుగోలు చేస్తే ప్రతిపక్షాలు తప్పులు ప్రచారాలు చేస్తున్నాయని మంత్రి అడ్లూరి అన్నారు. వరి కొనుగోలులో కేంద్ర ప్రభుత్వం సైతం సహకరించడం లేదని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రానున్న రోజుల్లో సైతం రైతులకు ఏలాంటి ఇబ్బందులు రాకుండ ధాన్యం కొనుగోలు చేస్తామని మంత్రి అడ్లూరి వివరించారు.

# సిపిఐ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

**-పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలి**
**-పేదలకు ఇళ్ల స్థలాలు, మౌలిక సదుపాయాలు కల్పించాలి**
**-సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య...**

రాజేంద్రనగర్ ప్రతినిధి జూన్ 10 తెలంగాణ పత్రిక.

కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని, అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాల వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని అన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదల కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి ప్రజల జీవనం దుర్భరంగా మారిందన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సబ్సిడీపై రేషన్ వస్తువులను అందించాలని, మార్కెట్లో నల్లబజారు, కృత్రిమ కొరత సృష్టిస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి గృహ సమస్యను పరిష్కరించాలని కోరారు. అబ్దుల్లాపూర్మెట్ మండలం కుంట్లూరు రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్లు 215 నుండి 225 వరకు ఉన్న భూదాన భూమిలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న కుటుంబాలకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కు ప్రకారం జనగణన నిర్వహించాలని డిమాండ్ చేశారు. గుడిసెవాసులకు విద్యుత్, మంచినీరు, రహదారులు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. చేవెళ్ల మండలం పరిధిలోని సర్వే నెంబర్ 75లో నాలుగు ఎకరాల భూమిలో గత మూడు సంవత్సరాలుగా గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేద కుటుంబా లందరికీ ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహేశ్వరం మండలం నాగారం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 166లో ప్రభుత్వ భూమికి సంబంధించి 2009 మంది లబ్ధిదారులకు మంజూరైన పట్టాల ప్రకారం భూములపై కబ్జా కల్పించాలని కోరారు. కొద్దూరు గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 237లో 2008 సంవత్సరంలో 74 మందికి ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు పొజిషన్ చూపించలేదని, వెంటనే భూములను అప్పగించాలని డిమాండ్ చేశారు. చౌదరిగూడ మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 142లో 142 మంది పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు మంజూరు చేసినప్పటికీ భూమిపై హక్కు కల్పించలేదని, వెంటనే పొజిషన్ చూపించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, లేకుంటే సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని పాలమాకుల జంగయ్య హెచ్చరించారు.ధర్నాలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజ్ రవీంద్రాచారి,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు,పుస్తకాల నర్సింగరావు, పానుగంటి పర్వతాలు,ముత్యాల యాదిరెడ్డి,ఓరుగంటి యాదయ్య, పైమీద రామకృష్ణ, బుద్ధుల జంగయ్య,సిపిఐ సీనియర్ నాయకులు కాల్వ నరసింహ, జిల్లా కార్యవర్గ సభ్యులు శేఖర్ రెడ్డి, పబ్బతి లక్ష్మణ్, బాతురాజు నరసింహ, నరసింహారెడ్డి, పల్నాటి యాదయ్య, ఆర్ యాదగిరి, ఎం ఏ రియాజ్, నీలమ్మ, వడ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్య

పాపన్నపేట, జూన్ 10:(తెలంగాణ పత్రిక)

కుటుంబ కలహాలతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం మండల పరిధిలోని పొడ్చెన్ పల్లి గిరిజన తాండ లో చోటుచేసుకుంది. పోలీసులు, కుటింబికుల సమాచారం మేరకు వివరాలు ఇలాఉన్నాయి.పొడ్చెన్ పల్లి గ్రామానికి చెందిన కేతావత్ శ్రీను నాయక్ (28) ఓ ప్రయివేటు పెట్రోల్ పంపులో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే అదే గ్రామానికి చెందిన కేతావత్ నిఖిత తో ఐదు సంవత్సరాల క్రితం వివాహం చేయగా సంసారం సపిగా సాగి ఇరువురు మగ సంతానం కావడం తో ఆర్థిక ఇబ్బందులతో తరుచు భార్య, భర్తల మధ్య గొడవ జరుగుతుండేదని. మంగళవారం మృతుడు విధులు ముగించుకొని ఇంటికి రాగ భార్య తో గొడవ జరుగడం తో ఈ విషయమై మృతుడు గ్రామ పెద్దల వద్ద చెప్పడం తో గ్రామ పెద్దలు ఇరువురిని పిలిపించి. నచ్చజెప్పి పంపించి వేశారు. అయితే సాయంత్రం మళ్ళీ భార్య, భర్తల మధ్య గొడవ చోటుచేదుకోవడం తో తీవ్ర మనోవేదనకు గురైన మృతుడు చస్తేనే సమస్యకు పరిష్కారం అంటు ఇంటి నుండి బయటకు వెళ్ళి తమ వ్యవసాయ క్షేత్రం లో ఉన్న చెట్టుకు ఊరి వేసుకొని మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు మృతుడి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టి వ్యవసాయ క్షేత్రం లో చెట్టుకు ఊరి వేసుకున్న మృతుణ్ణి గుర్తించి వెంటనే కిందకు దింపి మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు పరీక్షించి అప్పటికే మృతిచేందున్నట్లు ధ్రువీకరించడం తో మృతుడి తల్లి దేవ్లీ పాపన్నపేట పోలీసుల కు పిర్యాదు చేయడం తో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహన్ని కుటింబికులకు అప్పగించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. కాగా మృతుడికి తల్లి దేవ్లీ, భార్య నిఖిత, ఇరువురు కుమారులు ఉన్నారు.



## వంటింట్లో గ్యాస్ లీక్ ముగ్గురికి గాయాలు



కామారెడ్డి, జూన్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

గ్యాస్ సిలిండర్ లీక్ కారణంగా ఓ ఇంట్లో అగ్నిప్రమాదం జరిగి ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన కామారెడ్డి పట్టణంలో చోటు చేసుకుంది. కామారెడ్డి పట్టణంలోని వినాయక్నగర్ కాలనీ లో బుధవారం గ్యాస్ సిలిండర్ లీకై అగ్నిప్రమాదం సంభవించింది. ఓ ఇంట్లో వంట గ్యాస్ లీకవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలను ఆర్పే క్రమంలో ఒకే కుటుంబానికి చెందిన మల్లవ్వ, మౌనిక, అలేఖ్య అనే ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానికులు గమనించి కుటుంబ సభ్యులను అక్కడినుంచి బయటకు తీసుకువచ్చారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. క్షతగాత్రులను హుటాహుటిన కామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం వారి పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. సిలిండర్ పేలి ఉంటే పెను ప్రమాదం సంభవించేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బస్సు పునఃప్రారంభానికి వినతిపత్రం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 10, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం అనంతపల్లి గ్రామ సర్పంచ్ గంగాధర కావ్య -- లక్ష్మణ్ ఆధ్వర్యంలో వేములవాడ డిపో మేనేజర్ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. వేములవాడ నుంచి బోయినపల్లి, బూర్గుపల్లి, కోరేం నల్లగొండ గ్రామాల మీదుగా జగిత్యాల వరకు నడిచే బస్సు సేవలను తిరిగి ప్రారంభించాలని వారు కోరారు. ఈ మార్గంలో బస్సు సేవలు పునరుద్ధరించబడితే విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, గ్రామీణ ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని వివరించారు. వినతిపత్రాన్ని స్వీకరించిన డిపో మేనేజర్ సమస్యను సానుకూలంగా పరిశీలించి, త్వరలోనే బస్సు సేవలను పునఃప్రారంభించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బోయినపల్లి మండల సోషల్ మీడియా ఇన్చార్జి జాగిరి వెంకటేష్, కాంగ్రెస్ నాయకుడు నేరెళ్ల మునిందర్ గౌడ్, జాగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.గ్రామాల ప్రజల రవాణా సౌకర్యాల మెరుగుదలకు బస్సు సేవల పునరుద్ధరణ కీలకమని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**వర్షాకాలం వరదలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి:**

## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 10 (తెలంగాణ పత్రిక)

నిర్మల్ పట్టణంలో వర్షాకాలం భారీ వర్షాలు కురిసినప్పుడు రోడ్లపై నీరు నిలువ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ట్టణంలో గతంలో వర్షాలు కురిసి నీటిమయమైన శివాజీ చౌక్ మంచిర్యాల చౌరస్తా, విశ్వనాథ్ పేట్, సిద్దాపూర్ వాగు ప్రాంతాలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ వర్షాకాలంలో పట్టణంలో ఎక్కడ కూడా రోడ్లపై వర్షపు నీరు నిల్వ ఉండరాదని పేర్కొన్నారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అధికారులు వర్షాకాలం పూర్తయ్యేంతవరకు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పట్టణ ప్రజలకు వరద నీటి వల్ల ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. డ్రైనేజీలు, నాళాలు పరిశీలించారు. ఎప్పటికప్పుడు పూడికలు తీసివేస్తూ నీటి ప్రవాహానికి ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రవిబాబు, తహసిల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకాల పంపిణీ



తానూర్:10జూన్(తెలంగాణ పత్రిక)

విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ పక్కాగా చేపట్టాలని ఎంఈఓ నరేందర్ అన్నారు. బుధవారం మండల విద్యా వనరుల కేంద్రంలో, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయులకు పాఠ్య పుస్తకాలు ను, పంపిణీ చేశారు. జూన్ 15 తేదీ నుంచి పాఠశాలలు ప్రారంభం రోజునే విద్యార్థులుకు వీటిని అందించాలి తెలిపారు. కార్యక్రమంలో సీఆర్పీలు,వీ×ూ,జజూ, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.ద

# కామారెడ్డి ఛాంబర్ అఫ్ కామర్స్ నాయకులకు సన్మానం




కామారెడ్డి ,జూన్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి డివిజనల్ రైస్ మిల్ అసోసియేషన్ యందు చాంబర్ ఆఫ్ కామర్స్ సాధారణ సమావేశంలో పలువురు నాయకులకు సన్మాన కార్యక్రమం కైలాస్ శ్రీనివాస్ రావు (ఆర్యవైశ్య మహా సభ మొదటి ఉపాధ్యక్షులుగా) గౌరీ శంకర్ (రాష్ట్ర రీజినల్ ఛైర్మన్) ఉప్పల హరిధర్ (ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానం చేశారు.

# బైకు అదుపుతప్పి.....ఫ్లైఓవర్ పై నుండి కింద పడి వ్యక్తి దుర్మరణం

రాజేంద్రనగర్ ప్రతినిధి జూన్ 10 తెలంగాణ పత్రిక.



కొత్తూరు నుండి శంషాబాద్ వస్తున్న ద్విచక్ర వాహనదారుడు తొండపల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్దకు రాగానే బైకు అదుపుతప్పి ఫ్లైఓవర్ బ్రిడ్జి పై నుండి కింద పడటంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం స్థానిక శంషాబాద్ లిమ్స్ హాస్పిటల్ కు తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందు తూ మృతి చెందినట్లు శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ హౌస్ ఇన్స్పెక్టర్ కె నరేందర్ రెడ్డి తెలియజేశారు. మృతుడు నగరంలోని బండ్లగూడ చంద్రయన్ గుట్ట కు చెందిన మహమ్మద్ ఇశ్రార్ అహ్మద్ ఖాన్ గా గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# 136 యూనిట్ల విద్యుత్ కు 828 రూపాయల బిల్లు

-ఇది మన అధికారుల తీరు

కామారెడ్డి ,జూన్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి అందులో 200 యూనిట్ల వరకు ఉచితంగా ఇంటి వినియోగానికి అందజేస్తామని హామీ ఇవ్వడం జరిగింది అమలు చేస్తున్నారు. కాగా కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రానికి చెందిన అనుమల బాలయ్య ఇంటికి సంబంధించిన మే నెల లో 136 యూనిట్ల విద్యుత్ వినియోగించగా 828 రూపాయల విద్యుత్ బిల్లు వచ్చింది. బిల్లు చేసిన బాలయ్య తాను 200 యూనిట్లు కూడా తాము వినియోగించకుండా 828 రూపాయల బిల్లు ఇవ్వడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు చేసే తప్పుల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అందుకు ఇలాంటి సంఘటన నిదర్శమని బాలయ్య అన్నారు. తప్పుడు బిల్లులు విషయంలో అధికారులు శ్రద్ధ చూపాలని స్థానిక దోమకొండ మండలశివ సాయి వినియోగదారుల అసోసియేషన్ అధ్యక్షులు బండారు శంకర్ సూచించారు. పియాదారులకు ఇబ్బందులు కలిగిస్తే తాంబూర్కోబోమని ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరాగం కాకుండా చూడాలన్నారు.

# చండూరులో పర్యావరణ వారోత్సవం వార్డు సభ

-మున్సిపల్ కమిషనర్ ఎల్ మల్లేశం

చండూరు తెలంగాణ పత్రిక జూన్ 10



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపడుతున్న "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక పర్యావరణ వారోత్సవము చండూరు మున్సిపాలిటీలో పద్మావతి కాలనీ గణేష్ మండపం వద్ద మున్సిపల్ కమీషనర్ ఎల్. మల్లేశం, 9వ వార్డు కౌన్సిలర్ కలిమికొండ పారిజాతజనార్ధన్, అద్వర్యం లో వార్డు సభ నిర్వహించారు. మున్సిపల్ కమీషనర్ ఎల్. మల్లేశం, మాట్లాడుతూ, వార్డు పరిశుభ్రత ప్రతి ఒక్కరి భాద్యత అని ఆయన తెలియజేశారు. తాగునీటి సంరక్షణ, వర్షపు నీటి సేకరణ, డ్రైనేజ్ శుభ్రత, రహదారుల నిర్వహణ, వీధి దీపాల సక్రమ నిర్వహణ వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని, ప్రజల సహకారంతో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టి, నిరంతరం కృషి చేస్తామని అలాగే చండూరు పట్టణ అభివృద్ధికి పట్టణ ప్రజలు అందరు సహకరించాలని ఆయన కోరారు. 9వ వార్డు కౌన్సిలర్ కలిమికొండ పారిజాతజనార్ధన్, మాట్లాడుతూ, వార్డులో ఈ మధ్య చేపట్టిన కంపచెట్ల తొలగింపు, విధిదీపాల ఏర్పాటు గురించి తెలియజేశారు. అలాగే కాలువల్లో చెత్త వేయకూడదు అని, ప్రజలు కూడా పరిశుభ్రత విషయంలో భాద్యతగా ఉండాలని, భూగర్భ జలాలను పెంచేందుకు ఇంకుడు గుంతలు ప్రతి ఇంట్లో ఏర్పాటు చేసుకోవాలని అయన తెలియజేశారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ కమీషనర్ ఎల్. మల్లేశం, 9వ వార్డు కౌన్సిలర్ కలిమికొండ పారిజాతజనార్ధన్, మున్సిపల్ మేనేజర్ జి. రాములు , వార్డ్ ఆఫీసర్స్ ఎ. జగన్, బి. సాయి రాం, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ యమ్. అరవింద్ రెడ్డి, బిల్ కలెక్టర్స్, సిబ్బంది వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# పిల్లలకుప్రేమను పంచినట్టే కష్టాన్ని కూడా పంచండి

-లెక్చరర్ ఉమాశేషారావు

కామారెడ్డి ,జూన్ 10,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

నిజజీవితంఅంటేరెండున్నరగంటలసినిమాకాదు.అన్నీ మారిపోయి శుభం కార్డు పడడానికి ఒకసారి 45 ఏళ్ల వయసున్న ఒకా మెకోర్టుమెట్లుఎక్కింది. జడ్జిగారి ముందు ఆమె ఇ లా విన్నవించుకుంది మా వారికిఆ రోగ్యంబాగాలేదుమాకు ఒక పాప ఉంది. నే ను అందరి ఇళ్లలో పని చే సి తెచ్చిన డబ్బుతో కు టుంబాన్ని పోషి స్తున్నా ను. అందరినీ అడుక్కుని ఎలాగో లా నా కూతురికి మంచి చదువు చెప్పించాను. మాఅమ్మాయినిఏటు వంటి కష్టంతెలియకుండా పెంచాను. అమ్మాయి కూ డా బాగా చదివి ఉద్యోగం సంపాదించుకుంది. ఇక మా కష్టాలుతీరాయిఅను కునే లోపు అమ్మాయికని పించ కుండా పోయింది. ఎవరైనా మాయమాటలు చెప్పి మోసంచేసి ఎత్తుకు పోయారేమోఅని చెప్పిం ది.జడ్జిఆ విషయం గురించి పూర్తిగా విచారిం చగా, ఆ రోజు వాళ్ళ అ మ్మాయికోర్టుకువచ్చిశీది. బోనులో ఎదురెదురుగా తల్లికూతుర్లు. ఆఅమ్మా.యి కళ్ళలో ఏ మాత్రం ప్రేమ కనిపించలేదు. త ప్పుచేశానన్నపశ్చాత్తాపమూ లేదు. ఆమ్మాయి నన్నుఎవరూమోసంచేయలేదు. నన్ను ఎవరూ ఎత్తుకుని పోలేదు. నేను మేజర్ ని నాకు నచ్చిన వ్యక్తినిపెళ్లిచేసుకున్నానుఅనిచెప్పింది. ఇంట్లో వాళ్ల కు ఒక్కమాటైనా చెప్పా లి కదాఅని అడ గాలని అనుకున్నా, కోర్టులో ఇలాంటి సంభాషణలు ఉండరాదు. కనుక ఒక గంటసేపు తల్లి కూతుర్లు మాట్లాడు కోవలసిందిగా జడ్జిగారుతీర్పుఇచ్చారు. జడ్జి ఆశ ఏంటంటే ఒకవేళ ఆ తల్లీకూతుళ్ళు కలిసి మాట్లాడుకుంటే, ఆ తల్లి కష్టాన్ని కూతురు అర్థంచేసు కుంటుందని, గతాన్ని తలచి ఆమె మా రుతుందేమోఅని. ఆయనకూ మనసు ఉంది కదా అందుకే ఆలోచించి అ లా చెప్పారు.ఒక గంట తరువాత మళ్ళీ వచ్చిన తల్లి కూతుర్లు ఎదురుగా నిలబడ్డారు. కానీ, ఎటువంటిమేజిక్కూజరగలేదు. అమ్మ ఒక నిశ్చయానికి వచ్చి, ఇక అమ్మాయి ఇష్టం అండీ.తను సంతోషంగా ఉంటే మాకుఅంతేచాలు. ఒక్కమాట. వాళ్ళనాన్నతో వెళ్ళొస్తానని చెప్పమ నండి. ఆయనకు ఆ పి ల్లంటే ప్రాణంఅని తల్లి చెప్పింది. వాళ్ళ నాన్న ఎక్కడఅని అడగగా. అత ను ఒక మూలనకూర్చుని ఇవన్నీ గమనించి కన్నీరు పెట్టుకుంటున్నాడు. అత ను వికలాంగుడు అతని ని ఒకరుఆసరాగాపట్టుకు ని ఉన్నారు.అయినా ఏమా త్రం మనసు కరగని ఆ అమ్మాయి ఇక నేను వెళ్లొచ్చా అని అడిగి బయ ట తన భర్తవేచిచూస్తున్న కార్ఎక్కివెళ్లిపోయింది. ఆ అమ్మాయినిశిక్షించడానికి కోర్టుకి అధికారం లేదు. 'ఆర్డర్ వేసి ఇవి ఆచరించి తీరాలి'అనిచెప్పడానికిఇంకాచట్టాలురాలేదు.జడ్జిగారు ఆ అమ్మను ఉద్దే శించి. ఇప్పుడెలావెళతారు అని అడిగితే బస్టాండ్ లోనలుగురిదగ్గరఅడుక్కు నిమాఊరువెళ్ళిపోతాం. అక్కడ మళ్ళీ ఇళ్లలో పనిచేసు కుని మా బతుకులుఈడ్చేస్తాం.అని అంటుంటే అక్కడ అంద రి కళ్ళలో కన్నీళ్లు.కోర్టు నుండి బయటకు వచ్చిన జడ్జిగారు ఆమెకు వెయ్యి రూపాయలు ఇవ్వగా, అక్కడ ఉన్నవారంతా తోచిన సాయం చేసి పంపారు.సినిమాల్లో లాగా నిజ జీవితాల్లో మార్పులుఉండవు.తప్పు చేశామేమో అనే పశ్చా తాపం ఉండదు. చట్టం కూడా కొన్నిసార్లు మౌనం గా చూ స్తూ ఉండాలి అంతే. మన పిల్లలకు మన కష్టం తెలియకుండా పెంచాలి అనిఅను కోవ డమేపొర పాటు. ప్రేమను పంచినట్టే కష్టాన్ని కూడా పంచండి. అప్పుడైనా కాస్తంత మానవత్వంతో మనుషులుగా మిగిలిఉంటారు. లేకపోతేమానవత్వాన్ని మరిచిపో యి, ప్రేమగా పెంచిన తల్లి దండ్రుల్ని నిర్దాక్షిణ్యంగా గాలికొదిలేసి తమదారిన తాము వెళ్ళిపోతారు.

# జగిత్యాల జిల్లాలో ఎక్కడా ధాన్యం కోతలు జరగలేదు

-48 నుంచి 72 గంటల్లోనే రైతుల ఖాతాల్లో చెల్లింపులు జమ.

-సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 10



జగిత్యాల జిల్లాలో ఎక్కడా ధాన్యం కోతలు జరగలేదని, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రికార్డుస్థాయిలో వరి,మొక్కజొన్న కొనుగోళ్లు చేపడుతోందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. మంగళవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు.రబీ 2025-26 సీజన్‌లో జిల్లాలో 5.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటివరకు 5.12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్‌కు వచ్చిందన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 436 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటికే 5.08 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు.ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమైనప్పటి నుంచి ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకులు కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ ధాన్యంలో కోతలు జరుగుతున్నాయని, కొనుగోళ్లు సక్రమంగా లేవని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి విమర్శించారు.ఈ ఆరోపణలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని అన్నారు.మిల్లర్ల వద్ద స్థల సమస్యలు ఎదురైన నేపథ్యంలో పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు జిల్లాను సందర్శించారని, మిల్లర్లు, జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. ప్రతి మూడు రోజులకు ఒకసారి క్షేత్రస్థాయి అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ కొనుగోలు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించామని చెప్పారు. మొత్తం 81,954 మంది రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి, రైతులకు చెల్లించాల్సిన మొత్తంలో ఇప్పటికే రూ.1,075 కోట్లు విడుదల చేశామని, దాదాపు 90 శాతం చెల్లింపులు పూర్తయ్యాయని తెలిపారు. రైతుల ఖాతాల్లో 48 నుంచి 72 గంటల్లోనే నగదు జమ అవుతోందని పేర్కొన్నారు. హమాలీల కొరత, గన్నీ బ్యాగుల కొరత వంటి అనేక ఇబ్బందులు ఎదురైనప్పటికీ జిల్లాలో రికార్డు స్థాయిలో ఐదు లక్షల మెట్రిక్ టన్నుల వరి, 47 వేల టన్నుల మొక్కజొన్న కొనుగోళ్లు నిర్వహించగలిగామని మంత్రి వెల్లడించారు.మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ధాన్యంలో 10 కిలోల కోత విధించారని చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని మంత్రి పేర్కొన్నారు.అందుకు సంబంధించిన ట్రక్ షీట్‌ను మీడియా ముందు ఉంచుతున్నామని, మొత్తం 190 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసి పూర్తి చెల్లింపులు కూడా చేసినట్లు స్పష్టం చేశారు.దేశంలో ఇంత పెద్ద ఎత్తున రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్న ప్రభుత్వం మరొకటి లేదని మంత్రి తెలిపారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ప్రభుత్వం వరి కొనుగోళ్లతో పాటు ఇతర పంటల కొనుగోళ్లను కూడా సమర్థవంతంగా నిర్వహిస్తోందన్నారు. ప్రతిపక్షాలు నిరాధార ఆరోపణలు చేయకుండా ప్రజలకు ఉపయోగపడే సూచనలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ యాసంగి సీజన్‌లో రికార్డు స్థాయిలో వరి, మొక్కజొన్న దిగుబడులు మార్కెట్‌కు వచ్చాయని తెలిపారు. జిల్లాలో సుమారు ఐదు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో రూ.1,100 కోట్లకు పైగా జమ చేసినట్లు చెప్పారు.ఈ సీజన్‌లో సుమారు 47 వేల టన్నుల మొక్కజొన్నను కూడా కొనుగోలు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కేవలం కనీస మద్దతు ధర ప్రకటించగా, తెలంగాణ ప్రభుత్వం రైతుల వద్ద నుంచి అన్ని పంటలను కొనుగోలు చేస్తోందన్నారు.ఆంధ్రప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాల్లో మొక్కజొన్న కొనుగోళ్లు జరగలేదని, తెలంగాణలో మాత్రం ముఖ్యమంత్రి, మంత్రులు, జిల్లా యంత్రాంగం సమన్వయంతో భారీ స్థాయిలో కొనుగోళ్లు నిర్వహించామని పేర్కొన్నారు. రైతులకు అండగా నిలిచిన ప్రభుత్వం పట్ల రైతులు సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్,జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, పౌర సరఫరాల శాఖ అధికారులు, మీడియా ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలను నివారించాలి

ముధోల్:10జూన్(తెలంగాణ పత్రిక)


వాహనదారులు రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై బిట్ల పెర్సిస్ అన్నారు. బుధవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాం టెక్ గ్రామంలో గ్రామ సభలో పాల్గొని ఆమె మాట్లాడారు. డిఫెన్స్ వ్ డ్రైవింగ్ చేసేటప్పుడు ఎదురుగా వచ్చే వాహనాలను ముందస్తుగా గమనించాలన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలను నడపడం, త్రిబుల్ రైడింగ్ , మైనర్ డ్రైవింగ్ పై అవగాహన కల్పించారు. గాంజా గస్తీని గ్రామాల్లో లేకుండా నివారించాలని సూచించారు. రోడ్డు నియమ నిబంధనలు ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిరసన తెలిపిన భారత కమ్యూనిస్టు పార్టీ

**కామారెడ్డి, జూన్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు బుధవారం నిరసన అనంతరం ధర్నా నిర్వహించి. కలెక్టర్ కార్యాలయం లో ఏవో వరప్రసాద్ కి పెరిగిన ధరలను తగ్గించాలని వినతి పత్రం ఇచ్చిన సిపిఐ నాయకులు అనంతరం కామారెడ్డి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి .ఎల్. దశరథ్ మాట్లాడుతూ. పెరిగిన నిత్యవసర ధరలను పెట్రోల్. డీజిల్. గ్యాస్. ధరలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే తగ్గించారని వారన్నారు. పెరిగిన ధరల వల్ల పేద మధ్యతరగతి ప్రజల కాలం వెళ్ళదిస్తున్నారని వారన్నారు క్రూడ్ ఆయిల్ ధరలు పెంచకున్నా పెట్రోల్ గ్యాస్ డీజిల్ పైన పెనుబారం మోపడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిగ్గుచేటని వారన్నారు



ఇప్పటికైనా పెంచిన ధరలను నియంత్రించాలని లేనియెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారన్నారు ఇప్పటికే అంబానీ ఆదానిలకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని గతంలో ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయకపోగా సామాన్యుడు బతికి అవకాశాన్ని కూడా పెంచిన ధరల వల్ల నిత్యం కాలం ఎలా తీస్తున్నారని వారన్నారు ఇప్పటికైనా పెంచిన ధరలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించాలని పేద మధ్య తరగతి ప్రజలకు అనుకూలంగా ధరలు ఉండాలని భారత కమ్యూనిస్టు పార్టీగా రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా. నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని వారన్నారు ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి. ఎల్. దశరథ్. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి బాలరాజ్. సిపిఐ కామారెడ్డి పట్టణ కార్యదర్శి రాజిరెడ్డి. సిపిఐ నాయకులు ప్రవీణ్ శ్రీనివాస్ రఫిక్ అశోక్. కే శ్రీనివాస్. శివ ప్రసాద్ సంపత్ కుమార్ రాజేష్ ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయం





**-అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు**
**-మున్సిపల్ కమిషనర్ మనోహర్**

**రాయికల్ మండల జూన్ 10(తెలంగాణ పత్రిక):**

విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడం అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ మనోహర్ అన్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో "ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా బుధవారం 10వ వార్డు లో "వార్డు సభ"ను మేరు సంఘ భవనంలో నిర్వహించారు. వర్షాకాలంలో ఏర్పడే ముందస్తు చర్యలు,తడి చెత్త -పొడి చెత్త సేకరణ,పర్యావరణ పరిరక్షణ,నీటి పొదుపు,ఇంకుడు గుంతల ఏర్పాటు,మహిళల సంరక్షణ,అరైవ్ -ఎలైవ్,ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు.మహిళ గ్రూప్ సభ్యులకు ఇందిరమ్మ చీరను పంపిణీ చేశారు.వార్డు లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు, నూతన పెన్షన్ పథకాల కోసం వచ్చిన దరఖాస్తులను స్వీకరించి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలిపారు. అనంతరం పదో వార్డు కౌన్సిలర్ మచ్చ గంగలక్ష్మి ఆధ్వర్యంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 14 మంది విద్యార్థులను సాల్వతో ఘనంగా సన్మానించి కాలేజీ బ్యాగులను అందించారు. 10మంది చిన్నారులకు పలక,వాటర్ బాటిల్, స్లేట్ పెన్సిల్ బాక్స్ అందించి అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు,యువత ఉన్నత లక్ష్యాలకు చేరుకోవా లంటే విద్య ఒక్కటే మార్గమని అలాంటి విద్యను ప్రణాళికతో చదివితే ఫలితాలు సాధించవచ్చని అన్నారు. తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను వృధా చేయకుండా కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు వారికి ఇష్టం ఉన్న రంగాన్ని ప్రోత్సహించి విజయం సాధించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తోడ్పాటు అందిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ 10వ వార్డు కౌన్సిలర్ మచ్చ గంగలక్ష్మి,జూనియర్ అసిస్టెంట్ హరీష్, సుష్మ,వార్డు అధికారి ప్రత్యూష, నాయకులు మచ్చ శేఖర్, బాపురపు నరసయ్య,రాజీవ్, లింగంపల్లి సుభాష్, కాశవేణి రాజేష్, రాంప్రసాద్, గంగారెడ్డి, మల్లేష్, మెప్మా సుజాత ,అనూష, శ్యామల, అంగన్వాడి ఉపాధ్యాయులు ఉమా, పుష్పలత, ఏ ఎన్ ఎం ఫాతిమా, ఆశా వర్కర్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణ స్వర్ణకార సంఘం ఎన్నికలు ఘనంగా నిర్వహణ

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 10, తెలంగాణ పత్రిక**

వేములవాడ పట్టణ స్వర్ణకార సంఘం 7వ సారి ఎన్నికలు ఆదివారం పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ప్రజాస్వామ్య పద్ధతిలో బ్యాలెట్ ద్వారా ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. మూడు సంవత్సరాల పదవీకాలానికి జరిగిన ఈ ఎన్నికల్లో సంఘానికి చెందిన 236 మంది సభ్యుల్లో 232 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడం విశేషం. అధ్యక్ష పదవికి గిన్నెల శ్రీనివాస్, రంగు శ్రీనివాస్ పోటీ చేయగా, ప్రధాన కార్యదర్శి పదవికి కనపర్తి కిరణ్ కుమార్, కనపర్తి రామ్ కుమార్ పోటీ చేశారు.ఓట్ల లెక్కింపులో అధ్యక్ష అభ్యర్థి గిన్నెల శ్రీనివాస్‌కు 106 ఓట్లు, రంగు శ్రీనివాస్‌కు 122 ఓట్లు లభించగా, 16 ఓట్ల



మెజారిటీతో రంగు శ్రీనివాస్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.అదేవిధంగా ప్రధాన కార్యదర్శి పదవికి కనపర్తి కిరణ్ కుమార్ 159 ఓట్లు, కనపర్తి రామ్ కుమార్ 68 ఓట్లు సాధించగా, 91 ఓట్ల భారీ మెజారిటీతో కనపర్తి కిరణ్ కుమార్ విజయం సాధించారు. ఎన్నికల్లో విజయం సాధించిన నూతన అధ్యక్షుడు రంగు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కనపర్తి కిరణ్ కుమార్‌లను సంఘ సభ్యులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ, స్వర్ణకార సంఘం అభివృద్ధి, సభ్యుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తమపై విశ్వాసం ఉంచి గెలిపించిన సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఎన్నికల పరిశీలకులుగా పొలాస నరేందర్, పొలాస శంకరయ్య, పొలాస రాజేశ్వర్, తిప్పర్తి హనుమాండ్లు, ఇందురి రామయ్య వ్యవహరించగా, ఎన్నికల నిర్వహణలో శ్రీరామోజు శ్రీనివాస్, శ్రీరామోజు శివకుమార్, గజ్జెల హన్మయాచారి, కట్ట రమణ, కత్తు రోజు వెంకటేష్ తదితరులు కీలక పాత్ర పోషించారు.ఈ కార్యక్రమంలో విశ్వకర్మ టీవీ ఛానల్ ప్రొప్రైటర్ కొండోజు రవీంద్రాచారితో పాటు పలువురు సంఘ సభ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి పునాది బూత్ లెవెల్ ఏజెంట్లు: ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





**మిర్యాలగూడ ప్రతినిధి జూన్10( తెలంగాణ పత్రిక):-**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆదేశాల ప్రకారం శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి గారి ఆధ్వర్యంలో మిర్యాలగూడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ల (బీఎల్ఏ) శిక్షణ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ మీాజ బల్మూరి వెంకట్ గారు మరియు ఎమ్మెల్సీ శంకర్ నాయక్ నల్గొండ డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాష్ నేత , రంగారెడ్డి మాజీ డీసీసీ మానసపల్లి లింగాజీ , ముఖ్య అతిథిగా హాజరై, శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దీ= గారు మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైనది ఓటరు జాబితా. ప్రతి అర్హుడైన వ్యక్తికి ఓటు హక్కు కల్పించేలా బీఎల్ఏలు బాధ్యతాయుతంగా పనిచేయాలి బూత్ లెవెల్ ఏజెంట్లు పార్టీకి మరి యు ప్రజలకు మధ్య వారధిలా ఉంటారు. కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణ మరియు ఓట్ల తొలగింపు ప్రక్రియలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయడంలో కార్యకర్తలు చురుకైన పాత్ర పోషించాలన్నారు... ఈ శిక్షణ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, సర్పంచ్ లు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు మరియు పెద్ద సంఖ్యలో బూత్ లెవెల్ ఏజెంట్లు (బీఎల్ఏ), తదితరులు పాల్గొన్నారు...

# ఇంటర్ విద్యార్థులకుఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ

**కామారెడ్డి ,జూన్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



కామారెడ్డిజిల్లా దోమకొండ ప్రభుత్వజూనిర్ కళాశాలలో బుధవారం ఇంటర్ విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల ను కళాశాల ప్రిన్సిపాల్ గట్టు మీదిశంకర్ విద్యార్థులకుఅందచేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఉచిత పాఠ్యపుస్తకాల తో పాటు,ఆడియో విజువల్ ద్వారా బోధన జరుగు తుందిఅని,ప్రవేటుకు ధీటుగా ఉంటాయి అని అన్ని సౌకర్యాలు తో పాటు ఒత్తిడి లేకుండ అన్ని సౌకర్యాలు ఉంటాయి అని నిచ్చింతగా కళాశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్న గంగాధర్,రోహిణి,ఆసియా పర్వీన్, ప్రతిభ ,మేఘరాజ్ ఓంకార్,ఎం.ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణపై కాంగ్రెస్ సేవాదల్ ఆగ్రహం

**-పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు ఎరుకొండ రవీందర్ గౌడ్**

**ఆత్మకూరు, జూన్ 10: (తెలంగాణ పత్రిక):**



రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణపై పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదల్ అధ్యక్షుడు ఎరుకొండ రవీందర్ గౌడ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ చర్య వెనుక రాజకీయ కుట్ర ఉందని ఆరోపిస్తూ, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా వ్యవహరించారని విమర్శించారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, మహిళా సాధికారత గురించి మాట్లాడే బీజేపీ ప్రభుత్వం, మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించే విషయంలో చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదన్నారు. మీనాక్షి నటరాజన్ వంటి మహిళా నాయకురాలి నామినేషన్ తిరస్కరణ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిష్పాక్షికత ఉండాలని, రాజకీయ ప్రత్యర్థులను ఎదుర్కోవాల్సింది ప్రజల తీర్పుతోనే తప్ప ఇతర మార్గాల ద్వారా కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం కొనసాగిస్తుందని ఎరుకొండ రవీందర్ గౌడ్ తెలిపారు.

# గంగమ్మ బోనాలు ఎత్తుకున్న మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 10**

జగిత్యాల పట్టణంలోని వాణీనగర్‌లో నిర్వహించిన గంగమ్మ జాతర ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ గంగమ్మ తల్లికి బోనాలు ఎత్తుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.జాతరలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. గంగమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అడువాల జ్యోతి లక్ష్మణ్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు, భక్తులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేశారు.గంగమ్మ తల్లి నామస్మరణలతో వాణీనగర్ ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.

# ప్రభుత్వ రాయితీపై జీలుగ జనుము విత్తనాలు



**చండూర్ తెలంగాణ పత్రిక జూన్ 10**

చండూరు రైతు సహకార సంఘం బ్యాంకు నందు బుధవారం 50% సబ్సిడీపై జీలుగ, జనుము విత్తనాలను రైతులకు అందజేశారు. భూ సారాన్ని పెంచే పచ్చి రొట్టె పైన జీలుగ, జనుము 390.90 క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. సబ్సిడీ పోను జనుము 40 కేజీల బస్తా రూ. 4110, జీలుగ 30 కేజీల బస్తా రూ. 2452.50 చెల్లించాలని అన్నారు. అదేవిధంగా వరి వంగడాలు.. నందు బిపిటి (25 కేజీలు) రూ.1030, కే ఎన్ ఎం 118 (25 న్స్త్ర) 5. 1020 అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విత్తనాలు కావలసిన రైతులు ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్ తీసుకొని సంప్రదించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, మండలం వ్యవసాయ అధికారి మల్లేష్, సంఘం పి.ఐ.సి రమేష్ మేనేజర్ భరత్, సంగం కార్యదర్శి అమరేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్న, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ళలో ప్రభుత్వనిర్లక్ష్యాన్ని నిరసిస్తూ రైతుల రాస్తారోకో

నంగునూరు,జూన్ 10(తెలంగాణ పత్రిక):





ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సిద్ధిపేట–నాగరాజుపల్లి రహదారిపై నంగునూరు మండలంలోని నర్మెట రామాలయం వద్ద నర్మెట రైతులు బుధవారం రాస్తారోకో చేశారు. కొనుగోలు కేంద్రాల్లో వారి ధాన్యం కుప్పలు పేరుకు పోయినా కొనుగోలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ రైతులు రహదారిపై బైఠాయించారు. వాన కాలం మొదలైనా వరి ధాన్యం కొనుగోళ్లు పూర్తి కాలేదని రైతులు ఆందోళనకు వ్యక్తం చేశారు. వెంటనే కొనుగోళ్లు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులు వచ్చి రెండు రోజుల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేస్తామని హామీ ఇచ్చేంతవరకు నిరసన కొనసాగిస్తామని ఆందోళనకు దిగారు. మిల్లర్లు మూడు కిలోలకు పైగా తరుగు తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంకా 20 శాతం పైగా ధాన్యం కొనుగోళ్లు చేయాల్సి ఉందని పేర్కొన్నారు. భారీ వర్షాలు పడితే ధాన్యం వరదల్లో కొట్టుకుపోతుందని అవేదన వ్యక్తం చేశారు. దీంతో రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి. రాజగోపాలపేట ఎస్సై వివేక్ ఆధ్వర్యంలో పోలీసులు నర్మెట చేరుకుని రైతులకు నచ్చజెప్పారు. ఉన్నతాధికారులతో మాట్లాడి కొనుగోళ్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించి రాస్తారోకో విరమించారు.

# బెల్ట్ షాపులను నిషేధించాలని తీర్మానం

-అక్రమంగా మద్యం అమ్మితే రూ.50 వేల జరిమానా
-మద్యం విక్రయించే వారి సమాచారమిస్తే రూ.అయిదు వేల నజరానా
-మగ్దుంపూర్ గ్రామసభలో తీర్మానం



నంగునూరు, జూన్ 10(తెలంగాణ పత్రిక):

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దూంపూర్ గ్రామంలో మద్యం గొలుసు దుకాణాలను నిషేధిస్తూ గ్రామ సభలో తీర్మానం చేశారు. గ్రామ సర్పంచి పాకాల శ్రీనివాస్ అధ్యక్షతన బుధవారం ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా మద్యం విక్రయిస్తే రూ.50 వేలు జరిమానా విధించాలని తీర్మానించారు. గుట్టుగా మద్యం విక్రయించే వారి వివరాలు చెబితే రూ.5 వేలు బహుమానంగా అందిస్తామని సర్పంచ్ పాకాల శ్రీనివాస్ అన్నారు. పిల్లలందరినీ ప్రభుత్వ బడులలోనే చదివించాలని ఉపసర్పంచ్ లాస్య నర్సింలు సూచించారు. నర్మెట క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారి పవన్ మాట్లాడుతూ సన్న వరి రకాలు సాగు చేసి ప్రభుత్వం అందించే బోనస్ పొందాలని సూచించారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఆరుతడి పంటలు సాగు చేయాలని చెప్పారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఇందు కోసం రైతులు తక్షణమే వ్యవసాయ విస్తరణ అధికారి లేదా మీసేవ కేంద్రాలలో సంప్రదించాలన్నారు. లేదంటే రైతులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ప్రయోజనాలు కోల్పోతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బండారు ప్రసాద్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి గౌతం, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గంగిడి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు



చండూరు తెలంగాణ పత్రిక జూన్ 10

చండూరు మున్సిపల్ కేంద్రంలో బిజెపి రాష్ట్ర నాయకులు మునుగోడు నియోజకవర్గం ఇంచార్జీ డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు చండూర్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం గారు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాల కోసం నిరంతరం శ్రమించే నిరంతర పోరాట యోధుడు ప్రజా సేవే ధ్యేయంగా ముందుకు సాగుతున్న వ్యక్తి మనోహర్ రెడ్డి గారు అని కొనియాడారు తెలంగాణ లో బీజేపీ పార్టీ అధికారంలో రావడానికి కృషి చేస్తున్న వ్యక్తి అని అన్నారు.. అనంతరాం దేశ ప్రధాని నరేంద్రమోదీ మోదీ, పిలుపు మేరకు మనోహర్ రెడ్డి, జన్మదిన వేడుకలు పురస్కరించుకొని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చెట్లను నాటారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి , బోడ ఆంజనేయులు, అనేపర్తి యాదగిరి, రావిరాల శ్రీను, తడకమల్ల శ్రీధర్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం సేకరణలో రాష్ట్రంలో కోట్లలో దోపిడీ జరిగింది

-విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 10



ధర్మపురి నియోజకవర్గం లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో బీ ఆర్ ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు సమావేశంలో రైతులు ఏవిధముగా దగా చేయబడుతున్నారో, ఇసుక ఏ విధంగా అక్రమ రవాణా చేయబడుతుందో లాంటి వాటిపై చర్చించినం. లక్ష్మణ్ కుమార్ మంత్రి కాగానే రైతులను విస్మరిస్తే ఎలా..? లక్ష్మణ కుమార్ మంత్రి కాగానే సమ స్యలు అన్ని కనుమరుగు అయిపోతాయా..? ధర్మపురి తహసిల్దార్ 3 వేల ఇసుక డంప్ సీజ్ చేశారు. సుమారు 30 లక్షల విలువైన ఇసుక ఏమైంది.. ట్రక్ షీట్ ఎక్కడి నుండి వస్తుంధో మంత్రికి తెలుసా..? అని ప్రశ్నించారు.నేను విక్రయించిన ధాన్యం 544 బ్యాగులు 218 క్వింటాలు తూకం వేశారు.నాకు ట్రక్ షీట్ 190 క్వింటాళ్ల కు ఇచ్చారు,ఐదు కిలోల చొప్పున 28 క్వింటాలు కోత విధించారు.మరో రైతుకు ధర్మకాంటా ప్రకారం 271 క్వింటాళ్ల రావాల్సి ఉండగా, ట్రక్ షీట్ 250 క్వింటాలకు ఇచ్చారు. ఆధారాలు చూపిస్తే రాజీనామా చేస్తా అని లక్ష్మణ కుమార్ అంటున్నారు.రాజీనామా చేయాల్సిన అవసరం లేదు.రెండేళ్లు మీరే మంత్రిగా ఉండండి,మీరు రాజీనామా చేయాలని కోరుకోవడం లేదు అని అన్నారు.జిల్లాలో 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్టు అధికారులు చెబుతున్నారు. రైతులు క్వింటాల్ కు పది కిలోల చొప్పున 250 నష్టపోతున్నారు. జగిత్యాల లో 125 కోట్ల దోపిడి జరిగింది.ఈ దోపిడి మిల్లర్ల కే పరిమితం అయిందా..? అధికారుల కు వాటా ఉందా..? నాయకులకు కూడా ఉందా..బయటపెట్టాలన్నారు. ధాన్యం సేకరణలో రాష్ట్రంలో సుమారు 2000 కోట్ల మిల్లర్ల దోపిడీ జరిగింది.3 వేల ఇసుక డంప్ లు మీద సుమారు 30 లక్షల ఇసుక ఆధారాలు ఇస్తున్న అని అన్నారు. విచారణ చేపట్టాల్సిన బాధ్యత లేదా..? అని ప్రశ్నించారు.30 లక్షలు ఎవరి జేబుల్లోకి వెళ్ళాయి. రైతు సంక్షేమం కోసం పాటుపడేవారితే ధర్మ కాంటా తూకం ప్రకారంగా రైతులకు డబ్బులు చెల్లించాలి అని బీ ఆర్ ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం.జిల్లా కలెక్టర్ ధర్మపురి ఇసుక డంప్ పై విచారణ చేపట్టాలి.కేసీఆర్ పదివేలు రైతు బంధు ఇస్తే రేవంత్ రెడ్డి పదిహేను వెలు ఇస్తామని చెప్పి మూడు పంటలకు రైతు భరోసా ఎగ్గొట్టారు.గత ప్రభుత్వం కన్న మెరుగైన పాలన ఇస్తామ ని చెప్పి అధికారంలోకి వచ్చి, గత ప్రభుత్వంతో పోల్చుకోవడం ఏంటి..? రెండున్నరేళ్లు గడుస్తున్న కాళేశ్వరం లో కుంగిన పిల్లర్లు కూడా మరమ్మతు చేయలేదు. హిట్లర్ గతి ఏమైందో అందరికీ తెలుసు.రేవంత్ రెడ్డి హిట్లర్ను ఆదర్శం గా తీసుకొని మాట్లాడుతున్నారు.ప్రపంచ వ్యాప్తంగా నోటోరియస్ క్రిమినల్ హిట్లర్.రేవంత్ రెడ్డి కాంగ్రెస్ లో ఉండి ప్రజాస్వామ్యంలో ఎవరైనా హిట్లర్ ను ఆదర్శంగా తీసుకుంటారా.మీనాక్షి నటరాజన్ చేయని తప్పుకు టార్గెట్ చేస్తున్నారు.వాస్తవాలు త్వరలోనే వెలికి వస్తాయి. ఇసుక దోపిడీ,మిల్లర్ల దోపిడీ సాక్ష్యాలతో బయట పెడుతున్నాం.వాస్తవాలు మాట్లాడితే ఎందుకు ఉలిక్కిపడుతున్నావ్..? అని లక్ష్మణ కుమార్ ను నిలదీశారు. రేవంత్ రెడ్డి ఇకనైనా పూర్తి స్థాయిలో రెండు లక్షల రుణ మాఫీ పూర్తిగా చేయాలి.కేసీఆర్ ప్రతి రైతు కుటుంబానికి అండగా నిలవాలని రైతు బీమా పేరిట ఐదు లక్షలు ఇచ్చారు. రేవంత్ రెడ్డి రైతు బీమా కనుమరుగు చేసేందుకు కుట్ర పన్నుతున్నారు. కుటుంబం యూనిట్ గా ఇచ్చే బీమా పై ఇంకా స్పష్టత లేదు.ఈ సమావేశంలో మాజీమంత్రి బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా పరిషత్ తొలి మాజీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్,మున్సిపల్ వైస్ ఛైర్పర్సన్ మున్నా, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఆయిల్నేని వెంకటేశ్వర్ రావు,కౌన్సిలర్ దేవేందర్ నాయక్, శివకేసరి బాబు, మున్న బాయ్, మహిపాల్ రెడ్డి, కల్లేపల్లి దుర్గయ్య,పుప్పాల అశోక్, రాధా కిషన్ రావు, నేహాల్, మాజీ ఎంపీ పి మాసర్తి రమేష్, సర్పంచ్ శీలం సురేందర్, పల్లె లక్ష్మీ రవి, పానిశెట్టి మహేష్, సుమన్ రావు, అల్లాల ఆనంద్ రావు, గుండా మధు, హరి తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆధ్వర్యంలో కడియాల సత్యనారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా





నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు

కొత్తగూడెం జిల్లా, జూన్ 10 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి):

కొత్తగూడెం గ్రంథాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు కడియాల సత్యనారాయణ జన్మదిన వేడుకలను గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భ ంగా సంఘ నాయకులు కలిసి కేక్ కట్ చేసి కడియాల సత్యనారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నపురెడ్డిపల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్, తంసప్ కంపెనీ డీలర్ మల్లెల నరసింహారావు గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన కుమారుడు వెంకటి దుర్గ వివాహ లగ్నపత్రికను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం కమిటీ తరపున అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కురుమళ్ళ శంకర్, లాలయ్య, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కడియాల శ్రీనివాసరావు, డివిజన్ కోశాధికారి ఉప్పర్ల నవీన్, అలాగే సిద్దు, అన్నం దాసు, రవి, ఆనంద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ ఐక్యతతో ముందుకు సాగుతూ సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.

# ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలి

-వ్యవసాయ శాఖ అధికారి బాబురావు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 10






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతులు ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం పంపిణీలో మార్పులు సంభవించే అవకాశం ఉన్నందున వ్యవసాయ కార్యకలాపాలను జాగ్రత్తగా నిర్వహించాలని వ్యవసాయ శాఖ అధికారి బాబురావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో సాధారణం కంటే తక్కువ వర్షపాతం లేదా వర్షాలలో అంతరాలు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు వాతావరణ పరిస్థితులను గమనిస్తూ పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. భూమిలో తగినంత తేమ ఏర్పడిన తర్వాత మాత్రమే విత్తనాలు విత్తాలని, తేమ లేకుండా విత్తనాలు వేయడం వల్ల మొలక శాతం తగ్గి రైతులకు నష్టం కలిగే అవకాశం ఉందన్నారు. వర్షాల ఆలస్యం లేదా తక్కువ వర్షపాతం పరిస్థితులు కొనసాగితే రైతులు తక్కువ కాలవ్యవధిలో పూర్తయ్యే, తక్కువ నీటి అవసరం ఉన్న ప్రత్యామ్నాయ పంటలైన కంది, పెసర, మినుము, జొన్న, సజ్జ, కొర్రలు, సామలు వంటి పంటల సాగును పరిశీలించాలని సూచించారు. ధృవీకరించిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే వినియోగించాలని, విత్తన శుద్ధి చేపట్టాలని, పొలాల్లో తేమ సంరక్షణ చర్యలు పాటించాలని తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారులు, కృషి విజ్ఞాన కేంద్రాలు వాతావరణ శాఖ సూచనలను అనుసరిస్తూ పంటల సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి బాబురావు తెలిపారు .

# ఎంపీ రఘురాం రెడ్డికి వివాహ ఆహ్వాన పత్రిక అందజేత

-మల్లెల నరసింహారావు ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకుల మర్యాదపూర్వక భేటీ

భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 10 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి):



భద్రాద్రి కొత్తగూడెం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంపీ రఘురాం రెడ్డిని అన్నపురెడ్డిపల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్, తంసప్ కంపెనీ డీలర్ మల్లెల నరసింహారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన కుమారుడు వెంకటి దుర్గ వివాహానికి సంబంధించిన లగ్నపత్రికను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం కమిటీ తరపున ఎంపీ రఘురాం రెడ్డికి అందజేశారు. వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని ఆహ్వానించారు. వివాహ ఆహ్వానాన్ని స్వీకరించిన ఎంపీ రఘురాం రెడ్డి వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసినట్లు కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కడియాల సత్యనారాయణ, జిల్లా నాయకులు కురుమళ్ల శంకర్, సాంబశివరావు, లాలయ్య, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కడియాల శ్రీనివాసరావు, డివిజన్ కోశాధికారి ఉప్పర్ల నవీన్, అలాగే నాయకులు సిద్దు, అన్నం దాసు, రవి, ఆనంద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు. సంఘ నాయకులు మాట్లాడుతూ సామాజిక ఐక్యతను కొనసాగిస్తూ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు.

# నో.. హెల్మెట్, నో.. ఎంట్రీ రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలి

-ఒక్కరోజే జిల్లా వ్యాప్తంగా 119 గ్రామపంచాయతీలు, 09 వార్డులలో నో హెల్మెట్
- నో ఎంట్రీ తీర్మానాలు"సురక్షిత
- గంజాయి రహిత ఆదర్శ గ్రామం"గా తీర్చిదిద్దేందుకు అందరి సహకారం అవసరం
-హెల్మెట్ తప్పనిసరి -- గంజాయి సమాచారానికి రూ.5,000 నగదు బహుమతి
-జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఎస్ పి, ఐపీఎస్





గూడూరు మండల ప్రతినిధి:- జూన్ 10.(తెలంగాణ పత్రిక):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో ని గ్రామ పంచాయతీ కార్యాలయంలో, బుధవారం నిర్వహించిన గ్రామసభలో "అరైవ్ అలైవ్ కార్యక్రమం అలాగే రహదారి భద్రతపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్. ఎస్పి, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై గ్రామస్తులకు రహదారి భద్రత, గంజాయి నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ గ్రామ పంచాయతీ సిబ్బందికి హెల్మెట్లను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. హెల్మెట్ ధరించకపోవడం వల్లే అధిక శాతం రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టం సంభవిస్తోందని, ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. గ్రామ పంచాయతీలు అమలు చేస్తున్న "నో హెల్మెట్ -- నో ఎంట్రీ" నిర్ణయం అభినందనీయమని, ఈ నిర్ణయం తీసుకున్న గ్రామాల సర్పంచులను ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా "మన ఊరు -- మన బాధ్యత" కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ రోజు నిర్వహించిన గ్రామసభల్లో ఒక్కరోజే 119 గ్రామ పంచాయతీలు, 09 వార్డులలో సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు, పాలకవర్గ సభ్యులు అలాగే గ్రామస్తులు కలిసి ప్రత్యేక తీర్మానాలు ఆమోదించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. "నో హెల్మెట్ -- నో ఎంట్రీ" విధానాన్ని కచ్చితంగా అమలు చేస్తామని, ట్రాఫిక్ నియమాలను విధిగా పాటిస్తామని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి తమ గ్రామాలను మరింత సురక్షితంగా తీర్చిదిద్దుకుంటామని, గంజాయి అనే మహమ్మారిని తమ గ్రామాల్లోకి రానివ్వబోమని గ్రామ సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు, పాలకవర్గ సభ్యులు అలాగే గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా తీర్మానించడం సంతోషకరమని ఎస్పీ పేర్కొన్నారు. ఈ మహత్తర కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు, పాలకవర్గ సభ్యులు, పోలీసు సిబ్బంది అదేవిధంగా వివిధ శాఖల అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. గంజాయి నిర్మూలన కోసం జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని పేర్కొన్న ఎస్పీ , గంజాయి విక్రయాలు లేదా సరఫరా గురించి 8712656999 నంబర్‌కు పక్కా సమాచారం అందించిన వారికి రూ: 5,000 నగదు బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే మైనర్లు వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, సీట్ బెల్ట్ ధరించకుండా ప్రయాణించడం, వాహన నంబర్ ప్లేట్లలో మార్పులు చేయడం వంటి నిబంధనల ఉల్లంఘనలను ఉపేక్షించబోమని హెచ్చరించారు. ట్రాక్టర్ల వెనుక భాగంలో ఎరుపు రంగు రిఫ్లెక్టర్ స్టిక్కర్లు ఏర్పాటు చేసుకోవాలని, వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను సక్రమంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ గ్రామ సభలో రవాణా శాఖ అధికారి శంకర్ నాయక్, గూడూరు సి.ఐ విజయ్, ఎస్.ఐ గిరిధర్, ఎం.ఆర్.ఓ నాగభవాని, స్థానిక ప్రజా ప్రతినిధులు, సర్పంచ్ సునీత, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఖవీ యువసేన ఆధ్వర్యంలో విద్యార్థులకు సన్మానం

వేములపల్లి జూన్10 ( తెలంగాణ పత్రిక):-



వేములపల్లి మండలం లోని శెట్టిపాలెం గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్లో ఏర్పాటు చేసిన 10. వ తరగతి 2025-2026. సంవత్సరంలో ఉత్తమ ప్రతిభా సాధించిన శెట్టిపాలెం గ్రామ విద్యార్థిని విద్యార్థు లకు ఖ.వీ. యువసేన ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమమునకు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్ గారి అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్ట మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే సరియైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలి విద్యార్థులు ఏకాగ్రతతో చదివి తల్లిదండ్రులకు, గ్రామానికి, పాఠశాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలి ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు అనుక్షణం కృషి చేయాలి పిల్లల కోసం తల్లిదండ్రులు నిరంతరము ఎండనక వాననక కష్టపడి పని చేస్తూ పిల్లలను పోషిస్తూ మీకు ఒక బంగారు భవిష్యత్తు ఇవ్వాలని కలలు కంటూ మీకు విద్యాబుద్ధులు చెప్పిస్తున్నారు అందుకు అనుగుణంగా మీరు తల్లిదండ్రులు మీపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, వారి కష్టాన్ని వృధాగా పోనీయకుండా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటున్నాను. అనంతరం మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన, మచ్చ శివాని, వనము ఆవలి, బండారు సింధు, ఝాన్సీ, జస్వంత్, లోకేష్, స్వాతి, రమ్య, కావేరి, హాసిని, సిరి, జ్యోతి, హరిణి, మధు, శ్రావ్య, బంగారి, శివమణి, చైతన్య లకు శాలువా మెమెంటు లతో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో, పెద్దపంగా సైదులు సర్పంచ్, మజ్జిగపు సుధాకర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ , కాట్రగడ్డ రాజగోపాల్ రావు మాజీ పీఏసీఎస్ చైర్మన్, పోలే దుర్గమ్మ వార్డు మెంబర్, ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, సత్యనారాయణ, కట్ట వెంకటయ్య, నక్క శ్రీధర్, బోయ సునీల్ పెద్దపంగా సంపత్ వీరమల్లు తదితరులు పాల్గొన్నారు

# సేవా కార్యక్రమాల్లో ముందుండే రాఘవేంద్ర గౌడ్

-ఎర్ర విజయరావుకు నూతన ఆటో బహుకరణలి

మేడ్చల్ జూన్ 10 (తెలంగాణ పత్రిక):-



మేడ్చల్ ప్రాంతంలో సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రత్యేక గుర్తింపు పొందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామన్న గారి రాఘవేంద్ర గౌడ్ మరోసారి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. మేడ్చల్ ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు ఎర్ర విజయరావు సతీమణి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఆయన, ఈ సందర్భంగా ఎర్ర విజయరావుకు నూతన ఆటోను బహుకరించారు. ఈ కార్యక్రమం స్థానికంగా విశేష ఆకర్షణగా నిలిచింది. కుటుంబ సభ్యులు, మిత్రులు, పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో జరిగిన ఈ వేడుకలో రాఘవేంద్ర గౌడ్ చేసిన సహాయం పట్ల పలువురు అభినందనలు వ్యక్తం చేశారు. ఉపాధి కల్పనకు దోహదపడే విధంగా నూతన ఆటోను అందించడం ద్వారా విజయరావు కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచారని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎర్ర విజయరావు మాట్లాడుతూ, ప్రజా సేవలో ఎప్పుడూ ముందుండే రాఘవేంద్ర గౌడ్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరుపేదలకు, అవసరమైన వారికి సహాయం అందిస్తున్నారని కొనియాడారు. తనకు నూతన ఆటోను బహుకరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ సహాయం తన కుటుంబానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రాఘవేంద్ర గౌడ్ గతంలో కూడా విద్య, వైద్యం, ఉపాధి, సామాజిక సంక్షేమ రంగాల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల ప్రశంసలు పొందారు. సమాజంలోని వివిధ వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న ఆయనకు స్థానికులు అభినందనలు తెలియజేశారు. జన్మదిన వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించబడగా, హాజరైన నాయకులు, కార్యకర్తలు ఎర్ర విజయరావు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాఘవేంద్ర గౌడ్ చేసిన ఈ సహాయం సేవాభావానికి నిదర్శనంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# కొనుగోళ్ళు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి





-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

-ధాన్యం కొనుగోళ్ళు త్వరితగతిన పూర్తి చేసే దిశగా కొనుగోళ్ళ ప్రక్రియలో వేగం పెంచాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. మంగళవారం వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం సేకరణ ప్రక్రియ పూర్తి చేయడంపై కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఆయా కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యం వివరాలను బాధ్యులను అడిగి ఆరా తీశారు. తూకం వేసిన ధాన్యం మిల్లులకు తరలించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న రైతులతో మాట్లాడి పంట మార్పిడి చేయాలని, లాభదాయక పంటలను సాగు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.

# ప్రైవేటు విద్య పేరిట దోపిడీ

-జూన్ నెలలో తల్లిదండ్రులపై పెరుగుతున్న ఆర్థిక భారం
-విద్య హక్కా..? వ్యాపార వస్తువా..?
-కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీకి అడ్డుకట్ట ఎప్పుడు?
-లిజూన్ నెల వచ్చిందంటే
-తల్లిదండ్రులకు గుబులులి
-లిప్రైవేటు స్కూళ్ల దోపిడీపై
-ప్రభుత్వం దృష్టి సారించాలిలి

మేడ్చల్, జూన్10 (తెలంగాణపత్రిక):-

జూన్ నెల వచ్చిందంటే విద్యార్థుల్లో కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలు, కొత్త విద్యా సంవత్సరంపై ఉత్సాహం కనిపిస్తుంది. అయితే అదే సమయంలో తల్లిదండ్రుల్లో మాత్రం ఆందోళన మొదలవుతోంది. కారణం పిల్లల విద్య కోసం భరించాల్సిన భారీ ఖర్చులు. పాఠశాలలు, జూనియర్ కళాశాలల అడ్మిషన్లు ప్రారంభమైన వెంటనే ఫీజులు, పుస్తకాలు, యూనిఫాంలు, రవాణా ఖర్చులు కుటుంబాలపై భారంగా మారుతున్నాయి. ప్రత్యేకించి ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చాయనే విమర్శలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ట్యూషన్ ఫీజులతో పాటు అడ్మిషన్ ఫీజులు, అభివృద్ధి నిధి, స్మార్ట్ క్లాస్‌రూమ్ ఫీజు, ప్రత్యేక కోచింగ్ ఫీజు, వార్షిక నిర్వహణ రుసుము వంటి పేర్లతో వేలాది రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నట్లు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

**పుస్తకాలు, యూనిఫాంల పేరిట మరో దోపిడీ**

అధిక ఫీజులతో పాటు పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంల విక్రయాలు కూడా తల్లిదండ్రులకు తలనొప్పిగా మారాయి. కొన్ని విద్యాసంస్థలు నిర్దిష్ట దుకాణాల నుంచే కొనుగోలు చేయాలని ఒత్తిడి తీసుకురావడం వల్ల తల్లిదండ్రులకు ప్రత్యామ్నాయ అవకాశాలు లేకుండా పోతున్నాయి. మార్కెట్‌లో తక్కువ ధరలకు లభించే వస్తువులను రెట్టింపు ధరలకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న కొద్దీ విద్యా సామగ్రి విక్రయం కూడా కోట్ల రూపాయల వ్యాపారంగా మారిందనే విమర్శలు ఉన్నాయి. పాఠశాలల యాజమాన్యాలు మరియు కొందరు వ్యాపారుల మధ్య ఏర్పడుతున్న అవగాహనల వల్ల చివరకు నష్టపోతున్నది తల్లిదండ్రులేనని సామాజిక వర్గాలు పేర్కొంటున్నాయి.

**అప్పుల బాట పట్టిస్తున్న విద్యా ఖర్చులు**

పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, ఇంటి అద్దెలు, వైద్య ఖర్చులతో ఇప్పటికే ఇబ్బందులు ఎదుర్కొంటున్న మధ్యతరగతి కుటుంబాలకు విద్యా ఖర్చులు అదనపు భారంగా మారుతున్నాయి. కొందరు తల్లిదండ్రులు పిల్లల చదువుల కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఒక కుటుంబంలో ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది పిల్లలు చదువుతుంటే పరిస్థితి మరింత క్లిష్టంగా మారుతోంది.

**కనీస మౌలిక వసతులు లేని పాఠశాలలు**

విద్యార్థుల నుంచి భారీ ఫీజులు వసూలు చేస్తున్న కొన్ని విద్యాసంస్థల్లో కనీస మౌలిక వసతులు కూడా లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. సరైన ఆటస్థలాలు, భద్రతా ప్రమాణాలు, విశాలమైన తరగతి గదులు, అర్హత కలిగిన అధ్యాపకులు లేకపోయినా కొన్ని సంస్థలు విద్యార్థులను ఆకర్షించేందుకు భారీ ప్రకటనలు చేస్తున్నాయి. ర్యాంకులు, ఫలితాలు, ఆకర్షణీయ ప్రచారాలతో తల్లిదండ్రులను ఆకట్టుకుంటున్నప్పటికీ, వాస్తవ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయనే విమర్శలు ఉన్నాయి.

**ప్రభుత్వ పర్యవేక్షణ ఎక్కడ?**

ప్రతి ఏడాది ఫీజుల పెంపు జరుగుతున్నప్పటికీ వాటిపై సమర్థవంతమైన నియంత్రణ లేకపోవడం తల్లిదండ్రుల ఆందోళనకు ప్రధాన కారణంగా మారింది. విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ చేస్తున్నామని చెబుతున్నప్పటికీ, ఫలితాలు మాత్రం కనిపించడం లేదని ప్రజాసంఘాలు విమర్శిస్తున్నాయి. నిబంధనలు ఉల్లంఘించే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం కనిపిస్తోందని వారు ఆరోపిస్తున్నారు.

**ఫీజు నియంత్రణ చట్టం అవసరం**

విద్య అందరికీ అందుబాటులో ఉండాలంటే ప్రభుత్వం ప్రత్యేక ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. పుస్తకాలు, యూనిఫాంల బలవంతపు విక్రయాలను అరికట్టడంతో పాటు, ప్రతి పాఠశాల ఫీజుల వివరాలను పారదర్శకంగా ప్రకటించే విధానం అమలు చేయాలని కోరుతున్నారు. అలాగే అనుమతులు, మౌలిక వసతులు, అధ్యాపకుల అర్హతలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. విద్య సమాజ అభివృద్ధికి పునాది. అలాంటి విద్య వ్యాపారంగా మారితే భవిష్యత్తు తరాలపై తీవ్ర ప్రభావం పడుతుంది. జూన్ నెల విద్యార్థులకు కొత్త ఆశలను అందిస్తుంటే, తల్లిదండ్రులకు మాత్రం ఆర్థిక ఆందోళనల నెలగా మారుతోంది. విద్య హక్కు గానీ, భారంగా మారకూడదంటే ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ప్రజల భాగస్వామ్యంతోనే పట్టణం పరిశు భ్రత సాధ్యం ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



జగిత్యాల జూన్ 10 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి

జగిత్యాల పట్టణంలోని ఆల్ ఫోర్స్ జూనియర్ కాలేజ్,టవర్ సర్కిల్ సమీపంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వార్డు సభలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, మున్సిపల్ చైర్పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి,తడి-పొడి చెత్తను వేరుగా అందించాలని, వర్షాకాలంలో అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.మున్సిపల్ చైర్పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ తడి,పొడి, ప్రమాదకర వ్యర్థాలను వేర్వేరుగా సేకరించి మున్సిపల్ సిబ్బందికి అందించాలని కోరారు.”స్వచ్ఛ జగిత్యాల”లక్ష్య సాధనకు ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మహిళా సాధికారత, పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆవారి పవిత్ర, గట్టపల్లి మానస, మూలస్థం లావణ్య మరియు ప్రజాప్రతినిధులు, అధికారులు,మహిళలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## భూ సేకరణ పనులు వేగవంతం చేయాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

-వివిధ ప్రాజెక్టులు, రైల్వే ప్రాజెక్ట్ భూ సేకరణపై అధికారులతో సమీక్ష



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 10, తెలంగాణ పత్రిక

జిల్లాలోని వివిధ నీటి పారుదల ప్రాజెక్టులు, రైల్వే లైన్ నిర్మాణం కోసం భూ సేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లాలోని వివిధ నీటి పారుదల ప్రాజెక్టులు, రైల్వే లైన్ నిర్మాణం, వీటీఏడీఏ తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టు, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు, ఇతర ప్రాజెక్టులు, రైల్వే లైన్ నిర్మాణం, వీటీఏడీఏ తదితర నిర్మాణాలు, ప్రస్తుత పరిస్థితిపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ .. ప్రాజెక్టుల కోసం భూ సేకరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులు సమన్వయంతో ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు.సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే శ్రీనివాస్, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, నీటి పారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంజీరా ఎత్తిపోతల పథకం కోసం భూసేకరణ పై సమీక్ష నిర్వహించినకలెక్టర్

కామారెడ్డి , జూన్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



మంజీరా ఎత్తిపోతల పథకం భూసేకరణపై ఆర్అండ్ఆర్ కమిటీ సమీక్ష

మంజీరా ఎత్తిపోతల పథకం కోసం చేపడుతున్న భూసేకరణ ప్రక్రియపై ప్రాజెక్టు స్థాయి పునరావాస పునర్నిర్మాణ కమిటీ బుధవారం కామారెడ్డిజిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా పిట్లం మండలంలోని నాగంపల్లి, పెద్ద అన్నారం గ్రామాల్లో మంజీరా ఎత్తిపోతల పథకం కోసం చేపడుతున్న భూసేకరణ అంశాలను కమిటీ పరిశీలించింది. భూసేకరణలో అత్యల్ప విస్తీర్ణంలో మాత్రమే భూములను సేకరిస్తుండటంతో ఎటువంటి నివాస గృహాల నిర్వాసనం జరగడం లేదని, స్థానిక కుటుంబాల జీవనోపాధిపై కూడా ఎలాంటి ప్రతికూల ప్రభావం ఉండదని కమిటీ అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో నాగంపల్లి, పెద్ద అన్నారం గ్రామాల్లో సేకరిస్తున్న భూములకు సంబంధించి భూ సేకరణ, పునరావాసం మరియు పునర్నిర్మాణంలో న్యాయమైన పరిహారం మరియు పారదర్శకత హక్కు చట్టం-2013 ప్రకారం పునరావాస, పునర్నిర్మాణ ప్రయోజనాలు వర్తించవని కమిటీ నివేదించింది. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), బాన్సువాడ ఆర్డీవో, నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సీపీవో, పిట్లం తహసీల్దార్, ఎస్బీఐ పిట్లం శాఖ మేనేజర్తో పాటు ఆర్అండ్ఆర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మృగశిర కార్తి వేళ సాయి గీత ఆశ్రమంలో ఆస్తమా బాధితులకు ఉచిత ఔషధం





-ఆరోగ్య సేవలో ఆధ్యాత్మికత.. మృగశిర కార్తి సందర్భంగా విశేష స్పందన

మేడ్చల్ జూన్10 (తెలంగాణ పత్రిక):-

గుండ్ల పోచంపల్లి డివిజన్ పరిధిలోని కండ్లకోయ గల సాయి గీత ఆశ్రమంలో పరిధిలోని మృగశిర కార్తి పర్వదినం రాగానే ఆస్తమా బాధితుల చూపు ప్రత్యేక వైద్య శిబిరాలపై పడుతుంది. శ్వాసకోశ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారికి ఉపశమనం కలిగించాలనే లక్ష్యంతో దేశంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించే సంప్రదాయ వైద్య కార్యక్రమాలకు విశేష ఆదరణ లభిస్తోంది. ఈ క్రమంలో సాయి గీత ఆశ్రమం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఆస్తమా వైద్య శిబిరం మరోసారి వేలాది మందికి ఆశాకిరణంగా నిలిచింది. పూజ్య సద్గురు శ్రీ శ్రీ శ్రీ సాయికుమార్ మార్గదర్శకత్వంలో నిర్వహించిన ఈ శిబిరానికి తెలంగాణతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు వివిధ వయసుల వారు ఆశ్రమానికి చేరుకుని ఉచితంగా అందజేసిన ఆస్తమా ఔషధాన్ని స్వీకరించారు.

### పరంపరగా కొనసాగుతున్న విశ్వాసం

ఆస్తమా వ్యాధిగ్రస్తులకు మృగశిర కార్తి రోజున ప్రత్యేక ఆయుర్వేద ఔషధాన్ని అందించే సంప్రదాయం పరాశర మహాముని కాలం నుంచి కొనసాగుతోందని చెబుతారు. ఈ విశ్వాసాన్ని కొనసాగిస్తూ సాయి గీత ఆశ్రమం గత మూడు దశాబ్దాలకు పైగా ప్రతి ఏడాది ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. శిబిరానికి వచ్చే అనేక మంది గతంలో పొందిన ఆరోగ్య ప్రయోజనాలను గుర్తు చేసుకుంటూ తమ అనుభవాలను పంచుకోవడం విశేషం.

# గుండెపోటుతో కానిస్టేబుల్ రఘు అకాల మరణం

-బాధితుడి కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర

కామారెడ్డి , జూన్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)



కామారెడ్డి జిల్లా గాంధారి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ కురుపాటి రఘు గుండెపోటుతో నిన్న ఆకస్మికంగా మరణించడం పట్ల జిల్లా పోలీసు శాఖ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర, ఐపీఎస్ బుధవారంబాన్సువాడలోని మృతుని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రఘు భార్య రజిని, కుమార్తెలు రసజ్ఞ (8వ తరగతి), అమూల్య (6వ తరగతి), తల్లి చంద్రకళ ని ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

విధి నిర్వహణలో నిబద్ధత గల అధికారి: ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 2012 బ్యాచ్కు చెందిన కానిస్టేబుల్ కురుపాటి రఘు విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసే పోలీస్ సిబ్బందిలో ఒకరని పేర్కొన్నారు. ఆయన మరణంతో పోలీస్ శాఖ ఒక మంచి కానిస్టేబుల్ను, కర్తవ్యనిరతిగల సహచరుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.కర్తవ్య నిర్వహణలో నిబద్ధతతో పనిచేసిన కానిస్టేబుల్ కురుపాటి రఘు సేవలు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా నిలిచిపోతాయి. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలి పారు. కుటుంబానికి జిల్లా పోలీస్ శాఖ అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఎస్పీ హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, ముఖ్యంగా పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మనోధైర్యాన్ని కోల్పోకుండా ముందుకు సాగాలని సూచించారు.

## ప్రధాని మోదీ దీర్ఘాయుష్షు కోసం కీసరగుట్టలో ఈటల రాజేందర్ ప్రత్యేక పూజలు

మేడ్చల్ కీసర, జూన్ 10(తెలంగాణ పత్రిక):-





భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రధానిగా 12 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, ప్రధాని మోదీ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ప్రార్థించారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, ప్రపంచ వేదికపై భారతదేశ ప్రతిష్ఠను మరింత పెంపొందించేందుకు ప్రధాని మోదీకి భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఈటల రాజేందర్ కోరారు. గత 12 సంవత్సరాలుగా మోదీ నాయకత్వంలో దేశం పలు రంగాల్లో అభివృద్ధి సాధించిందని, ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా విశేష ప్రయోజనాలు అందాయని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ అర్చకులు ఈటల రాజేందర్కు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రధాని మోదీ నాయకత్వం దేశానికి మరింత కాలం అందాలని, భారతదేశం ప్రపంచంలో అగ్రగామి దేశంగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. కీసరగుట్ట ఆలయంలో నిర్వహించిన ఈ ప్రత్యేక పూజలు భక్తిపూర్వక వాతావరణంలో సాగగా, ప్రధాని మోదీ దీర్ఘాయుష్షు, దేశాభివృద్ధి కోసం భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

-మిల్లుల్లో జాప్యానికి చెక్... అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

మేడ్చల్, జూన్ 10(తెలంగాణ పత్రిక):-





రైతులు పండించిన ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు వేగవంతం చేస్తోంది. కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు చేరుతున్న ధాన్యాన్ని త్వరితగతిన అన్లోడ్ చేసి నిల్వ చేయాలని, రైతులు మరియు రవాణా వాహనాలు అనవసరంగా నిరీక్షించకుండా చూడాలని జిల్లా యంత్రాంగం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. బుధవారం మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డితో కలిసి కొల్తూర్లోని వెంకటరమణ రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిల్లులో జరుగుతున్న ధాన్యం దిగుమతి, అన్లోడింగ్, నిల్వ ప్రక్రియలను పరిశీలించి అధికారులకు, మిల్లర్లకు పలు సూచనలు చేశారు. వాహనాల నిరీక్షణకు ముగింపు కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తీసుకొచ్చే లారీలను మిల్లుల వద్ద ఎక్కువసేపు నిలిపివేయకుండా వెంటనే అన్లోడ్ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. వాహనాల రద్దీ కారణంగా రైతులు, డ్రైవర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తగ్గించేందుకు అన్లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అవసరమైతే హమాలీల సంఖ్యను పెంచి ధాన్యం దింపే పనులను మరింత వేగంగా నిర్వహించాలని స్పష్టం చేశారు.

పెండింగ్ రసీదులపై ఆగ్రహం ధాన్యం మిల్లులకు చేరిన వెంటనే మిల్లర్ అక్నాలెడ్జ్మెంట్లను జారీ చేయాలని, వాటిని పెండింగ్లో ఉంచకూడదని హెచ్చరించారు. రైతులకు సంబంధించిన రసీదులు ఆలస్యం అయితే చెల్లింపుల ప్రక్రియ కూడా ప్రభావితమవుతుందని అధికారులు పేర్కొన్నారు. పారదర్శకతకు ప్రాధాన్యం ధాన్యం నిల్వలు, హమాలీల అందుబాటు, వాహనాల కదలికలు తదితర అంశాలను స్వయంగా పరిశీలించిన అదనపు కలెక్టర్, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని ప్రక్రియలను పారదర్శకంగా నిర్వహించాలని మిల్లర్లకు సూచించారు. గౌన్ల కొరతపై దృష్టి అనంతరం బొమ్మరాశిపేటలోని గోడౌన్ను సందర్శించిన ఆయన, ఇప్పటివరకు నిల్వ చేసిన ధాన్యం పరిమాణం, అందుబాటులో ఉన్న నిల్వ సామర్థ్యం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు ప్రక్రియ చివరి దశకు చేరుకుంటున్న నేపథ్యంలో నిల్వ సమస్యలు తలెత్తకుండా అదనపు గోడౌన్లను వెంటనే గుర్తించాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు ప్రభుత్వం లక్ష్యం రైతులు తమ పంటను విక్రయించేందుకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడడమేనని అధికారులు పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రం నుంచి గోడౌన్ వరకు ప్రతి దశలో సమన్వయం పెంచి, ధాన్యం కొనుగోళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా యంత్రాంగం కసరత్తు చేస్తోంది. ధాన్యం కొనుగోళ్లలో జాప్యం, నిల్వ సమస్యలు, రసీదుల ఆలస్యం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టిన జిల్లా యంత్రాంగం చర్యలు రైతులకు ఊరటనిచ్చే అవకాశముంది అన్నారు.

# టెక్స్‌టైల్ పార్క్‌పై జిల్లా కలెక్టర్ సమీక్ష

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 10, తెలంగాణ పత్రిక

సిరిసిల్ల టెక్స్‌టైల్ పార్క్ పై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు.సిరిసిల్ల టెక్స్‌టైల్ పార్క్‌లోని వివిధ అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో చేనేత జౌళి శాఖ అధికారులు, పరిశ్రమల శాఖ, ఇరిగేషన్ శాఖ, మిషన్ భగీరథ శాఖలకు చెందిన అధికారులు,టెక్స్‌టైల్ పార్క్ అసోసియేషన్ బాధ్యులతో బుధవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సిరిసిల్ల టెక్స్‌టైల్ పార్క్‌లోని ప్లాట్ల బదిలీకి సంబంధించిన ఎన్‌ఓసీల జారీ, టెక్స్‌టైల్ పార్క్‌కు నీటి సరఫరా, కామన్ ఎఫ్లూయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (సీఈటీపీ)వినియోగం, కామన్ ఫెసిలిటీ సెంటర్ (సీఎఫ్సీ ) ఏర్పాటు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు జారీ చేస్తూ, టెక్స్‌టైల్ పార్క్ అభివృద్ధికి అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు.ప్లాట్ల బదిలీ, ఎన్‌ఓసీల జారీకి




సంబంధించి అందిన అర్హత కలిగిన దరఖాస్తులను వీలైనంత త్వరగా స్టేట్ లెవల్ కమిటీ సమావేశంలో పరిశీలనకు ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టెక్స్‌టైల్ పార్క్‌కు నీటి సరఫరా కోసం ఇరిగేషన్ మిషన్ భగీరథ అధికారులతో కలిసి టెక్స్‌టైల్ పార్క్‌కు నీటి లభ్యత ఉన్న ప్రత్యామ్నాయ వనరులను గుర్తించాలని సూచించారు. టెక్స్‌టైల్ పార్క్‌లో ఏర్పాటు చేసిన కామన్ ఎఫ్లూయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ వినియోగంలోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. భవిష్యత్తులో డైయింగ్,



ప్రాసెసింగ్ వంటి యూనిట్లు ఏర్పాటు అయితే సీఈటీపీ సమర్థవంతంగా వినియోగించుకునేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కామన్ ఫెసిలిటీ సెంటర్ పై సమగ్ర ప్రతిపాదన సిద్ధం చేయాలని ఆదేశించారు.సమావేశంలో చేనేత, జౌళి సహాయ సంచాలకులు సంతోష్ కుమార్, ఈఈ మిషన్ భగీరథ ముజాహిబ్ అన్వర్, జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం హన్మంతు, టెక్స్‌టైల్ పార్క్ అసోసియేషన్ సభ్యులు, యూనిట్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడి

**-మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్**

జగిత్యాల జూన్ 10 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి

మధ్యప్రదేశ్ రాష్ట్రం నుంచి కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను తిరస్కరించడం ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడిగా మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి ధరావత్ వెంకన్న నాయక్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో మీనాక్షి నటరాజన్ పై ఎలాంటి క్రిమినల్ కేసులు నమోదు కాలేదని తెలిపారు. అయినప్పటికీ రాజ్యాంగ నిబంధనలను తుంగలో తొక్కుతూ, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులను వేధించడం భారతీయ




జనతా పార్టీకి అలవాటుగా మారిందని విమర్శించారు. ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్న బీజేపీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ తన చర్యలకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని మరింత బలోపేతం చేస్తుందని నాయకులు స్పష్టం చేశారు.

# భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం: జిల్లా ఎస్పీ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 10, తెలంగాణ పత్రిక

భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, కాలుష్య రహిత పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.బుధవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అధికారులు,సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...ప్రపంచవ్యాప్తంగా అటవీ సంపద క్రమంగా తగ్గిపోతుండటం, పచ్చదనం స్థానంలో కాంక్రీట్ నిర్మాణాలు పెరుగుతుండటం, వాహనాలు మరియు పారిశ్రామిక ప్రాంతాల నుంచి వెలువడుతున్న కాలుష్యం కారణంగా పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందన్నారు. దీనివల్ల వాతావరణ పరిస్థితుల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయని, సమయానికి వర్షాలు కురవకపోవడం, అధిక ఉష్ణోగ్రతలు నమోదవడం వంటి పరిణామాలు ప్రజల జీవన విధానంపై తీవ్ర ప్రభావం



చూపుతున్నాయని తెలిపారు.ప్రస్తుత పరిస్థితులకు ప్రధాన కారణం పచ్చదనం తగ్గిపోవడమేనని, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు విస్తృత స్థాయిలో మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించడం ద్వారా రాబోయే తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐలు రవి, మధుకర్, ఆర్ఐలు మధుకర్, సురేష్, రమేష్,ఎస్.ఐ లు,ఆర్.ఎస్.ఐ లు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**-కాలుష్య నియంత్రణ మండలి సహాయ పర్యావరణ శాస్త్రవేత్త పి.రవీందర్**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి , జూన్ 10 (తెలంగాణ పత్రిక):

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని కాలుష్య నియంత్రణ మండలి సహాయ పర్యావరణ శాస్త్రవేత్త పి.రవీందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాత్మక కార్యక్రమం "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు" ను పురస్కరించుకొని, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లాలోని ములుగు మండలం కరకపట్ల ఇండస్ట్రియల్ ఏరియాలో 21 ఇండస్ట్రీస్ రిప్రజెంటేట్స్ మరియు ఎంటర్ప్రైన్ న్యూస్‌లతో ఎన్విరాన్మెంటల్ అవేర్నెస్ మరియు ప్లాస్టిక్ ఫ్రీ కంపేస్ ఇంటరాక్షన్ విత్ ఫెడరేషన్ ఆఫ్ ఛాంబర్స్ కామర్స్ మరియు ఇండస్ట్రీస్ సింగిల్ యూస్ ప్లాస్టిక్ ఉపయోగించడం వలన దాని అనర్థాలు మరియు



ఆల్టర్నేటివ్ ఎన్విరాన్మెంటల్ ఐటమ్స్ గూర్చి బుధవారం వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌లో కాలుష్య నియంత్రణ మండలి సహాయ పర్యావరణ శాస్త్రవేత్త పి.రవీందర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా వెలిగి భావితరాలకు మంచి గాలి నీరు నేలని పర్యావరణాన్ని అందించాలని ప్లాస్టిక్ ఫ్రీ పర్యావరణాన్ని భావితరాలకు అందించాలని తెలియజేశారు. అలాగే సింగిల్ ఈజ్ ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనర్థాలను క్లుప్తంగా వివరించారు ఇండస్ట్రీ అసోసియే



రిప్రజెంటేషన్ కూడా మాట్లాడుతూ తాము పర్యావరణహితమైన కార్యక్రమాలు పద్ధతుల ఒలంపిస్తామని తెలియజేస్తూ పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా ప్లాస్టిక్ బ్యాగులకు బదులు నార సంచులు, బట్ట సంచులు మరియు క్లే పాత్రలు, గ్లాసెస్, వుడెన్, స్పూన్స్ ఉపయోగిస్తామని తద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడతామని తెలియజేశారు.

# ఎక్సైజ్ శాఖలో వాహనాల వేలం

**-ప్రభుత్వం నకు ఏడు లక్షల ఇరువై నాలుగు వేల ఆదాయం**

గూడూరు మండల ప్రతినిధి:- జూన్ 10.(తెలంగాణ పత్రిక):-

మహబూబాబాద్ జిల్లా, బుధవారం రోజున ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ గూడూరులో, మహబూబాబాద్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి, బి. కిరణ్ ఆధ్వర్యం లో వాహనాలకు బహిరంగ వేలం నిర్వహించారు. ఈ వాహనాల బహిరంగ వేలంలో ప్రభుత్వానికి అమ్మకం ద్వారా 6,14,000/- రూపాయలు. దీనికిగాను జి.ఎస్.టి. రూపంలో 1,10,520/- రూపాయలు. మొత్తంగా 7,24,520 /- రూపాయలు ప్రభుత్వానికి రాబడి రావడం జరిగింది. ఈ బహిరంగ వేలం కార్యక్రమంలో గూడూరు, చెన్నారావు పేట, నెక్కొండ, ఇనుగుర్తి, నర్సంపేట, వర్ధన్నపేట, మహబూబాబాద్ కి చెందిన



సుమారు 110 మంది వ్యక్తులు పాల్గొని, బహిరంగ వేలం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పత్రిక మిత్రులకు, ప్రజలకు గూడూరు ఎక్సైజ్ శాఖ తరఫున సీఐ, ఎన్. బిక్షపతి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, బి. కిరణ్, గూడూరు సిఐ ఎన్. బిక్షపతి, ఎస్సై వా రాజేశ్వరి, స్టేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉపసర్పంచుల హక్కుల కోసం ఉద్యమం



ఇల్లంతకుంట జూన్ 10 తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపసర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండల కేంద్రంలో సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షులు లక్ష్మారెడ్డి కమలాకర్ రెడ్డి అధ్యక్షత వహించారు. మండలంలోని అన్ని గ్రామాల ఉపసర్పంచులు పాల్గొన్నారు. ఉపసర్పంచులకు గౌరవ వేతనం రాకపోవడం, చెక్ పవర్ లేకపోవడం వంటి సమస్యలపై చర్చించారు. 2018 పంచాయతీరాజ్ చట్ట ప్రకారం రావాల్సిన హక్కులను ప్రభుత్వం ఇవ్వకపోతే ఉద్యమిస్తామని తీర్మానించారు. దీనిలో భాగంగా వచ్చే నెల 25 వ హైదరాబాద్‌లో భారీ సభ నిర్వహించి ప్రభుత్వానికి వినతిపత్రం అందజేయాలని నిర్ణయించారు. జిల్లా నుంచి అన్ని గ్రామాల ఉపసర్పంచులు తరలి రావాలని ఫోరం పిలుపునిచ్చింది.

# మహిళపై దాడి, నైటీ చించివేత: యువకుడు రిమాండ్




ఇల్లంతకుంట జూన్ 10 తెలంగాణ పత్రిక,

మహిళ ఆత్మగౌరవానికి భంగం కలిగించిన ఘటనలో ఒకరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు.ఇల్లంతకుంట మండలంలోని రేపాక గ్రామంలో శనివారం రాత్రి 8 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రణం పోశవ్వ, ఆమె కుమార్తెలు ఇంటి ముందు కూర్చుని ఉండగా అదే గ్రామానికి చెందిన జోగు మల్లేశం వారిని బూతులు తిట్టాడు. ఎందుకు తిడుతున్నావని ప్రశ్నించగా మల్లేశం భార్య రాజవ్వ, కుమారుడు జోగు సందీప్ వయసు 30 సంవత్సరాలు కలిసి పోశవ్వ కుమార్తె రణం రేణుకపై దాడి చేశారు.ఇటుకరాయితో కొట్టడంతో పాటు ఆమె వేసుకున్న నైటీని చించివేసి మహిళ ఆత్మగౌరవానికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించారు. అంతేకాకుండా బెదిరింపులకు పాల్పడ్డారు,బాధితురాలి ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేశారు. మహిళలపై దాడి చేసి ఆత్మగౌరవానికి భంగం కలిగించిన ప్రధాన నిందితుడు జోగు సందీప్‌ను అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై పేర్కొన్నారు.మహిళలు, చిన్న పిల్లలపై నేరాలను తీవ్రంగా పరిగణిస్తామని, వారి ఆత్మగౌరవానికి భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

# ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



ఇల్లంతకుంట జూన్ 10 తెలంగాణ పత్రిక

మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ మొత్తం ఫ్లెక్సీలతో నిండిపోగా కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

# అక్రమ ఇసుక వేలం

**-రూ. 1.90వేల ఆదాయం**

ముధోల్:10జూన్(తెలంగాణ పత్రిక)

ఇటీవల అక్రమంగా ఏలాంటి అనుమతి పత్రాలు లేకుండా తరలిస్తున్న ఇసుక ను అధికారులు పట్టుకున్నారు. బుధవారం మండల కేంద్రమైన ముధోల్ పోలీస్ స్టేషన్ లో పట్టుకున్న



హైచర్01, టిప్పర్లు4 ,మూడు ట్రాక్టర్లు గాను వేలంపాట నిర్వహించగా 24 మంది రూ.1000 ధరావత్ చెల్లించి వేలంపాటలో పాల్గొన్నట్లు ముధోల్ డిప్యూటీ తహసిల్దార్ తెలంగ్ రావు తెలిపారు.బహిరంగ వేలం పాటను చేపట్ట పోటాపోటీగా వేలంపాట దారులు పాల్గొనగా రూ. లక్ష90వేల ఆదాయం ప్రభుత్వానికి సమకూరినట్లు డిప్యూటీ తహసిల్దార్ తెలిపారు

## మన సంస్కృతిని భావితరానికి అందించే బాధ్యత మన అందరిపై ఉంది

-ప్రముఖ వ్యాపారవేత్త తిమ్మయ్య గారిసుభాష్ రెడ్డి






కామారెడ్డి, జూన్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)

మన సాంప్రదాయం కట్టుబాట్లను భావితరాలకు తెలిసే విధంగా అందించే విధంగా అందరం పాటు పడాల్సిన అవసరం ఉన్నది అని ప్రముఖ పారిశ్రామికవేత్త సమాజ సేవకుడు తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి అన్నారు. కామారెడ్డి కళాభారతిలో జరిగిన కూచిపూడి మూడవ వార్షికోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ చిన్నారుల ప్రతిభను చూసిన తర్వాత నేను కూడా ఒక విద్యార్థిలా, ఒక ప్రేక్షకుడిలా మారిపోయాను పిల్లల కళ్లలో కనిపిస్తున్న ఆత్మవిశ్వాసం, గురువుల కష్టంలో కనిపిస్తున్న అంకితభావం, తల్లిదండ్రుల ముఖాల్లో కనిపిస్తున్న ఆనందం చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది.

**ఒక తరం నుండి మరో తరానికి సంస్కృతిని అందించే పవిత్ర బాధ్యత**

-మనకు మన తల్లిదండ్రులు ఆస్తులు మాత్రమే ఇవ్వలేదు, విలువలు కూడా ఇచ్చారు.

-ఆ విలువలను తరతరాలకు అందించే గొప్ప సాధనం కళ.

-ఈ రోజు ఈ పిల్లలు నృత్యం నేర్చుకోవడం అంటే కేవలం అడుగులు నేర్చుకోవడం కాదు, మన సంస్కృతిని ముందుకు తీసుకెళ్లడం.

**మొబైల్ ఫోన్ల యుగంలో కళలను ఎంచుకున్న పిల్లలు**

-ఈ రోజుల్లో పిల్లల ముందు ఎన్నో ఆకర్షణలు ఉన్నాయి.

-కానీ వాటన్నింటి మధ్యలో సమయం కేటాయించి కళను అభ్యసించడం చాలా గొప్ప విషయం.

-ఇది కేవలం ప్రతిభ కాదు, ఇది క్రమశిక్షణ, అంకితభావం, కుటుంబ మద్దతుకు నిదర్శనం.

తల్లిదండ్రుల త్యాగం గురించి

వేదికపై నిలిచిన ప్రతి చిన్నారి వెనుక ఒక తల్లి కల, ఒక తండ్రి కష్టం ఉంటుంది. పిల్లలను తీసుకెళ్లడం, తీసుకురావడం, ప్రోత్సహించడం, వారి కోసం సమయం కేటాయించడం అంత సులభమైన విషయం కాదు.ఈ కార్యక్రమం విజయానికి ఎంత క్రెడిట్ పిల్లలకు ఉంటుందో, అంతే క్రెడిట్ తల్లిదండ్రులకు కూడా చెందుతుంది.

గురువుల పాత్ర గురించి గురువు అనేవారు కేవలం కళ నేర్పే వ్యక్తి కాదు. ఒక పిల్లవాడి భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పి. వంశీ ప్రతాప్ వంటి గురువులు వందలాది మంది పిల్లల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారుసమాజం ఇలాంటి గురువులను ఎప్పటికీ గౌరవించాలి.

ప్రతిభ పెద్ద నగరాల్లో మాత్రమే పుడుతుందనేది అపోహ.

ఈ వేదికపై కనిపిస్తున్న ప్రతిభ చూస్తుంటే కామారెడ్డి కూడా కళా రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందగలదనే నమ్మకం కలుగుతోంది.

ఈ పిల్లల్లో ఎవరో ఒకరు రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో మన కామారెడ్డి పేరును నిలబెడతారు.

జీవితంలో విజయం అంటే కేవలం మార్కులు కాదు. వ్యక్తిత్వం, విలువలు, సంస్కారం కూడా అంతే ముఖ్యమైనవి.

కళలు ఈ మూడింటినీ మనకు నేర్పిస్తాయి.

అందుకే ప్రతి కుటుంబంలో కనీసం ఒక కళతో పిల్లలకు పరిచయం ఉండాలి. సమాజానికి సందేశం రోడ్లు, భవనాలు, అభివృద్ధి అన్నీ అవసరమేకానీ ఒక సమాజాన్ని గొప్పదిగా నిలబెట్టేది దాని సంస్కృతికళలను కాపాడటం అంటే మన గుర్తింపును కాపాడటం. ఇలాంటి సంస్థలకు సమాజం మొత్తం అండగా నిలవాలి

పిల్లల ప్రదర్శనలు చూస్తుంటే నాకు ఒక నమ్మకం కలుగుతోందిమన సంస్కృతి సురక్షిత చేతుల్లో ఉంది.

మన సంప్రదాయాలు ఇంకా బతికే ఉన్నాయి.

వాటిని ముందుకు తీసుకెళ్లే బాధ్యతను ఈ కొత్త తరం ఎంతో అందంగా నిర్వర్తిస్తోంది. ఇక్కడ నేను చూసింది కేవలం ఒక నృత్య ప్రదర్శన కాద ఒక తల్లి కల, ఒక తండ్రి కష్టం, ఒక గురువు అంకితభావం, ఒక చిన్నారి భవిష్యత్తు. ఇవన్నీ కలిసి నిలబెట్టిన ఈ వేదికకు నా హృదయపూర్వక అభినందనలు. సమాజానికి సేవ చేయడానికి ఎన్నో మార్గాలు ఉంటాయి. కొందరు విద్య ద్వారా చేస్తారు, కొందరు వైద్యం ద్వారా చేస్తారు, మరికొందరు కళలను కాపాడుతూ చేస్తారు. ఈ రోజు ఇక్కడ జరుగుతున్నది కూడా ఒక గొప్ప సామాజిక సేవ అని నేను భావిస్తున్నాను.ఇట్టి కార్యక్రమంలో పాతని రాకృష్ణ గౌడ్ తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ చైర్మన్, మద్ది చంద్రకాంత్ రెడ్డి జిల్లాగ్రంథాలయ సంస్థలచైర్మన్, సినీ నటు లుఇంద్రజ మురళీధర్ గౌడ్ అదిరే డైరెక్టర్, కామారెడ్డి నియోజకవర్గ సుభాష్ అన్న మిత్రబృందం సభ్యులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కంఠారెడ్డి జన్మదిన వేడుకలు

- మెదక్ ప్రజలకే నా జీవితం అంకితం
- పదవి ఉన్నా లేకున్నా మెదక్ లో నేనున్నా.. నేనుంటా..
- కార్యకర్తల జోలికి వస్తే ఖబర్దార్
- ఇబ్బంది పెట్టి ప్రతి ఒక్కరినీ గుర్తుపెట్టుకుంటా
- బిఆర్ఎస్ జిల్లా నాయకులు తిరుపతి రెడ్డి
- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సేన్,





పాపన్నపేట, జూన్,10: (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి 59వ జన్మదిన వేడుకలు ప్రఖ్యాతిగాంచిన ఏడుపాయల శ్రీ వనదుర్గ మాత ఆలయం వద్ద ఘనంగా జరిగాయి. తిరుపతి రెడ్డి కుటుంబ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ పరిధిలోని నాయకులు, శ్రేయోభిలాషుల మధ్య జరిగిన ఈ వేడుకలలో భాగంగా మొదట కుటుంబ సభ్యులు వన దుర్గ మాతకు బోనాలు సమర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన బర్త్ వేడుకల్లో తిరుపతి రెడ్డి కార్యకర్తల మధ్య కేక్ కట్ చేశారు. కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు ఆయనకు బర్త్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ... గత 15 సంవత్సరాలుగా మెదక్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తూ, ఎలాంటి పదవులు లేకున్నా నియోజకవర్గ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటున్నానని, పదవులు ఉన్నా లేకున్నా మెదక్ విడిచి వెళ్ళనని, తన కుటుంబమంతా సెటిల్ అయ్యి ఉందని, తనకు డబ్బుపై వ్యామోహం లేదని, మెదక్ నియోజకవర్గ ప్రజలకు నా జీవితం అంకితం చేస్తున్నానని అన్నారు. రాబోయే రెండేళ్ల తర్వాత రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి తమ కుటుంబమంతా ప్రజాక్షేత్రంలో పనిచేస్తుందని వెల్లడించారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించిన భయపడేది లేదని, కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదని, ప్రతి ఒక్కరిని గుర్తుపెట్టుకుంటానని ఈ సందర్భంగా ఆయన అధికార పార్టీ నాయకులకు పరోక్షంగా హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమానికి మెదక్ పట్టణంతోపాటు నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల నుంచి దాదాపు 7000 మంది అభిమానులు తరలివచ్చారని పార్టీ శ్రేణులు వెల్లడించారు. ఈ వేడుకలకు విచ్చేసిన ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సేన్ మాట్లాడుతూ... గత 15 సంవత్సరాలుగా నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉన్న తిరుపతిరెడ్డి కి మంచి భవిష్యత్తు ఉందని, పార్టీ తిరుపతిరెడ్డి సేవలను గుర్తిస్తుందని కొనియాడారు. పద్మాదేవేందర్ రెడ్డి వేడుకల్లో పాల్గొని తిరుపతి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు సుప్రభాత్ రావు, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి, ఏడుపాయల మాజీ చైర్మన్ బాలాగౌడ్, వివిధ మండలం నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు, వివిధ పార్టీల నాయకులు పార్టీలకతీతంగా పాల్గొన్నారు.

## దొంగిలించబడిన పంచలోహ గరుడ విగ్రహం స్వాధీనం

-కేసును ఛేదించిన తంగళ్ళపల్లి పోలీసులు



రిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 10, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని తంగళ్ళపల్లి గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం యాగశాల నుంచి ఈ ఏడాది జనవరి 22న దొంగిలించబడిన పంచలోహ గరుడ విగ్రహం కేసును తంగళ్ళపల్లి పోలీసులు విజయవంతంగా ఛేదించారు. న్యాయస్థానం ఆదేశాల మేరకు నిందితుడు చైతన్య మణికంఠను పోలీసు కస్టడీలోకి తీసుకుని విచారించగా, తన సహచరులతో కలిసి దేవస్థానం నుంచి పంచలోహ గరుడ విగ్రహాన్ని దొంగిలించినట్లు ఒప్పుకున్నాడు. నిందితుడి స్వచ్ఛంద ఒప్పుకోలు ఆధారంగా వేములవాడ మండలం తెలుకుంట ఇంద్రనగర్ (అగ్రహారం) గ్రామంలోని అతని నివాసంలో దాచిపెట్టిన పంచలోహ గరుడ విగ్రహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు స్వాధీనం చేసుకున్న గరుడ విగ్రహం సుమారు 15 నుంచి 20 కిలోల బరువు కలిగి ఉండగా, దాని విలువ సుమారు రూ.30 వేల వరకు ఉంటుందని అంచనా వేశారు.ఈ కేసును ఛేదించి, దొంగిలించబడిన విగ్రహాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవడంలో విశేష కృషి చేసిన తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఉపేంద్ర చారి, ఏఎస్ఐ జాన్, హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, కానిస్టేబుళ్లు సంపత్, శ్రావణ్‌లను సిరిసిల్ల సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కె. నాగేంద్ర చారి, సిరిసిల్ల రూరల్ సీఐ కె. నాగేశ్వరరావు అభినందించారు.వారి చొరవ, నిబద్ధత, సమర్థవంతమైన దర్యాప్తు కారణంగానే కేసు త్వరితగతిన ఛేదించబడిందని అధికారులు ప్రశంసించారు.ఈ సందర్భంగా ఎస్‌డీపీఓ కె. నాగేంద్ర చారి మాట్లాడుతూ, దేవాలయాలు మరియు ఇతర ఆధ్యాత్మిక కేంద్రాల భద్రత విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించి, నేరాల నివారణకు సహకరించాలని ప్రజలను కోరారు.

## ఘనంగా ఆంధ్రజ్యోతి సీనియర్ పాత్రికేయుని జన్మదిన వేడుకలు

-శుభాకాంక్షలు తెలుపిన మండల పాత్రికేయ మిత్రులు



ఆత్మకూరు, జూన్ 10: (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన ఆంధ్రజ్యోతి సీనియర్ పాత్రికేయుడి జన్మదిన వేడుకలను బుధవారం మండలంలోని పాత్రికేయ మిత్రులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాత్రికేయులు, మిత్రులు కలిసి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.పాత్రికేయ రంగంలో ఎన్నో సంవత్సరాలుగా సేవలందిస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, నిష్పాక్షిక వార్తా కథనాలతో ప్రజల ఆదరణ పొందిన సీనియర్ జర్నలిస్టును ఈ సందర్భంగా సహచర పాత్రికేయులు శాలువాతో సన్మానించి అభినందించారు. ఆయన మరిన్ని సంవత్సరాలు ఆయురారోగ్యాలతో జీవించి, జర్నలిజం రంగంలో మరింత సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ, సమాజ అభివృద్ధిలో మీడియా పాత్ర ఎంతో కీలకమని, సీనియర్ జర్నలిస్టులు యువ పాత్రికేయులకు మార్గదర్శకులుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. జన్మదిన వేడుకలు స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించబడగా, హాజరైన వారందరూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి ఆనందాన్ని పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండలానికి చెందిన పాత్రికేయులు మిత్రులు గణేష్ , విజేందర్, వేణుగోపాల్ , విద్యాసాగర్,రాజేందర్, శ్రీనివాస్, ప్రభాకర్ , మధుకర్ పాల్గొన్నారు.

## గ్రామ సభలతో గ్రామాల అభివృద్ధి

-రోడ్డు ప్రమాదంలో ఏ ఒక్కరు ప్రణాలు కొల్పోకుండా అధికారులు సంకల్పంతో పని చేయాలి.

-జిల్లా కలక్టర్ ప్రతిమా సింగ్

-అజాగ్రత్త, నిర్లక్ష్యం వల్లనే రోడ్డు ప్రమాదాలు

-ప్రయాణంలో సురక్షితంగా గమ్యం చేరడం కోసం అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత ఉద్యమం

-ఎక్కువ మంది హెల్మెట్, సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం వల్లనే రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు.

-రోడ్డు ప్రయాణంలో అవగాహన, చైతన్యం, మార్పు రావాలి.

-అడిషనల్ డీజీ సంజయ్ కుమార్ జైన




జూన్ 10: (తెలంగాణ పత్రిక):

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మాసాయిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రామ సభలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత, పరిసరాల పరిశుభ్రత , అవగాహన కార్యక్రమం నిర్వహించి పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులు, పౌరులు లతో కలిసి అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ అవగాహన ర్యాలీ, అవగాహన సదస్సుకు జిల్లా కలక్టర్ ప్రతిమా సింగ్,అడిషనల్ డీజీ సంజయ్ కుమార్ జైన్,ఎస్పీ శ్రీనివాస్ రావు హాజరై కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ. పర్యావరణ పరిరక్షణ లో భాగం గా చెత్త విభజన, పరిసరాల పరిశుభ్రత మీద ప్రజలకి అధికారులు అవగాహన కల్పించాలన్నారు వర్షాకాలం నేపథ్యంలో పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యమివ్వాల ని.. .పైపులైన్లకు మరమ్మత్తులు, నీటి ట్యాంకులను శుభ్రం చేయించాలన్నారు. జిల్లా అభివృద్ధి, జిల్లా రక్షణ , పౌరుల రక్షణ ముఖ్యమైనది, పౌరుల భద్రత రక్షణలో పోలీసు శాఖ అనుక్షణం పని చేస్తుంది అని కలెక్టర్ తెలిపరూ. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అనేక రకాల అవగాహన కార్యక్రమాలు, గ్రామ సభలు నిర్వహిస్తున్నాం ప్రజలను చైతన్య పరుస్తున్నాం అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో, రోడ్డు ప్రమాద మరణాలు సంభవించకుండా అధికారులు సంకల్పంతో పని చేయాలి పోలీస్, రోడ్డు ట్రాన్స్పోర్ట్, ఆర్టీసీ, ఇతర శాఖలు సమన్వయంతో పని చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాద క్షతగాత్రులను కాపాడి సహాయ సహకారాలు అందిస్తే రహవీర్ గా గుర్తింపు వస్తుంది అన్నారు, రహదారి భద్రత ప్రతి ఒక్కరి భద్రత అన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, రవాణా శాఖ అధికారి శ్రీకాంత్ చక్రవర్తి ,తూప్రాన్ ఆర్డీవో బావయ్య పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143